# జర్నలిస్ట్ డైరీ

తెలుగు దినపత్రిక

SV6 NEWS

సమగ్ర సమాచార వారధి

సంపుటి : 11 సంచిక -151 గురువారం 21-11-2024 పేజీలు -8 వెల.రూ 3




## మహారాష్ట్ర, జార్ఖండ్‌ల్లో మళ్ళీ ఎన్‌డీఏకే పగ్గాలు

- యూపీ ఉప ఎన్నికల్లోనూ బీజేపీకే మొగ్గ
- పలు ఎగ్జిట్ పోల్స్ అంచనాలు

న్యూఢిల్లీ

మహారాష్ట్ర, జార్ఖండ్‌ల్లో పోలింగ్ ముగియడంతో వెంటనే ఎగ్జిట్ పోల్స్ అంచనాలు వెలువడ్డాయి. రెండు రాష్ట్రాల్లోనూ బీజేపీ నేతృత్వంలోని కూటములే అధికార పగ్గాలు చేపట్టే అవకాశం వుందని పలు ఎగ్జిట్ పోల్స్ పేర్కొన్నాయి. -మిగతా 3 లో



## గ్రూప్-1 పిటిషన్లపై హైకోర్టు విచారణ

### 26వ తేదీకి కోర్టు వాయిదా

హైదరాబాద్,

నోటిఫికేషన్‌పై దాఖలైన పిటిషన్లను హైకోర్టు బుధవారం విచారించింది. విచారణ అనంతరం తదుపరి విచారణను నవంబర్ 26వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. జీవో-29, ట్రాన్స్‌జెండర్ రిజర్వేషన్లు, లోకల్, నాన్ లోకల్ అంశాలపై దాఖలైన పిటిషన్లను హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. కోర్టు తీర్పు వెలువడే వరకు గ్రూప్-1 ఫలితాలు విడుదల చేయొద్దని పిటిషన్ల తరపు అడ్వకేట్స్ డివిజన్ బెంచ్‌ను కోరారు. ఇందుకు జడ్జిలు అంగీకరించారు. అయితే -మిగతా 3 లో



## రాష్ట్రాన్ని దివాళా తీయించారు

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

గ్యారెంటీల పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ రాష్ట్రాన్ని దివాళా తీయించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. ఓ విద్యుత్తు సంస్థకు చెల్లించాల్సిన రూ.150 కోట్లను రికవరీ చేసేందుకు ఢిల్లీలోని హిమాచల్ భవన్ జప్తునకు హైకోర్టు ఆదేశాలు ఇవ్వడాన్ని ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ”గద్దెనెక్కడం కోసం అడ్డగోలుగా -మిగతా 3 లో

## మీరేం చేశారో మేమేం చేశామో


# లెక్క తేలుద్దాం




- కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్
- కొండపోచమ్మ సాగర్‌లో భూములు గుంజుకున్న చరిత్ర మీది
- కొడంగల్‌లో భూసేకరణ చేస్తే కడుపుమంట దేనికి?
- అభివృద్ధి కోసం ఎవరైనా భూమి కోల్పోవాల్సిందే..
- మూడు రెట్ల పరిహారం ఇచ్చేందుకు నిర్ణయించాం: వేములవాడ ప్రజాపాలన విజయోత్సవ సభలో సీఎం
- రెండుసార్లు పార్లమెంట్‌కు పంపినా ‘బండి’ రూపాయి తేలేదంటూ వ్యాఖ్య
- రూ.679 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / వేములవాడ /

‘మీరెన్ని కుట్రలు చేసినా.. కుతంత్రాలు పన్నినా.. పదేండ్లలో మీరు చేసిన అభివృద్ధికి.. పది నెలల కాలంలో మేము చేసిన అభివృద్ధికి పూర్తి లెక్కలు ఉన్నాయి. వాటన్నింటిపైనా చర్చ పెడదాం. ధైర్యం ఉంటే ఒక్కసారి అసెంబ్లీకి రా.. సామీ’ అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సవాల్ విసిరారు. ప్రజాపాలన విజయోత్సవ యాత్రలో భాగంగా -మిగతా 3 లో





## కులగణన 78 శాతం పూర్తి

### 90,56,383, నివాసాలలో సర్వే పూర్తి

హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ, కుల గణన బుధవారంనాటికి 78 శాతం పూర్తయ్యింది. ఇప్పటి వరకు 90,56,383, నివాసాలలో సర్వే పూర్తి అయినట్టు ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది. ఇప్పటి వరకు -మిగతా 3 లో



## రాబోయే వారం రోజులపాటు ఎముకలు కొరికే చలి

- హెచ్చరిస్తున్న వాతావరణశాఖ అధికారులు
- హైదరాబాద్ వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచన

హైదరాబాద్,

హైదరాబాద్ వాసులకు హైఅలర్ట్ .. రాబోయే వారం రోజుల పాటు ఎముకలు కొరికే చలి గ్యారంటీ.. ఇప్పటికే గత రెండు మూడు రోజుల నుంచి సిటీతో పాటు నగర శివారుని కోల్డ్ వేవ్స్ కమ్మేశాయి. ఇదే వెదర్ మరో ఏడెనిమిది రోజుల పాటు ఉంటుందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. దీంతో ఇటు చలి..మరోవైపు -మిగతా 3 లో



## ఏపీ ప్రజలు ఇచ్చిన విజయాన్ని ఎప్పుడు మరిచిపోను

- -గెలిచినా.. ఓడినా ఇక్కడే ఉంటా
- -ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నా
- -వైసీపీ పాలనలో రాష్ట్రం దివాళా
- -అప్పుల ఊబిలో తీసుకెళ్లిన జగన్
- -నాలుగు దశాబ్దాలుగా నన్ను ఆదరిస్తూ వస్తున్నందుకు ధన్యవాదాలు
- -ఇప్పుడిప్పుడే రాష్ట్రం కుదుటపడుతుంది
- - ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

అమరావతి,

గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన విజయాన్ని తాను ఎన్నడూ మరిచిపోనని, ఏపీ చరిత్రలో ఎప్పుడూ చూడని ప్రజాతీర్పు వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. -మిగతా 3 లో

## అడ్డదారుల్లో సీఎం అయిన

# రేవంత్ రెడ్డి



- వరంగల్ మీటింగ్‌లో తిట్ల పురాణం తప్ప ఏముంది
- కెసిఆర్ కలుపుమొక్క కాదు..కల్పవృక్షం
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

మహబూబ్‌నగర్

సీనియర్ కాంగ్రెస్ నాయకులను తొక్కుకుంటా అడ్డదారుల ముఖ్యమంత్రి అయ్యావు. గెలిచిన తర్వాత పేదలను రైతులను తొక్కుకుంటూ అధికారం అనుభవిస్తున్నావు. రేవంత్ రెడ్డి మాటల్లో శబ్దం ఎక్కువ విషయం తక్కువని అంటూ మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్రావు విమర్శలు గుప్పించారు. వరంగల్ మీటింగ్‌లో తిట్ల పురాణం తప్ప ప్రజలకు, మహిళలకు పనికొచ్చే ఒక మాట కూడా సీఎం రేవంత్ రెడ్డి చెప్పలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కలుపు మొక్క కాదు కల్పవృక్షం అని స్పష్టం చేశారు. కురుమూర్తి దైవదర్శనం అనంతరం మీడియా సమావేశంలో హరీశ్ రావు -మిగతా 3 లో

-మిగతా 3 లో

# గద్దెనెక్కేందుకు ఇష్టారీతిన హామీలు

## హిమాచల్ సర్కార్ తీరుపై కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్,**
గ్యారెంటీల పేరుతో గద్దెనెక్కి రాష్ట్రాన్ని దివాలా తీయించిన హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ సర్కారుకు మరో భంగపాటు ఎదురైన సంగతి తెలిసిందే. ఓ విద్యుత్తు సంస్థకు చెల్లించాల్సిన రూ.150 కోట్లను రికవరీ చేసేందుకు ఢిల్లీలోని హిమాచల్ భవన్ జప్తుకు హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఈ భవనాన్ని వేలం వేసి బకాయిలు తీర్చేసుకోవాలని సదరు కంపెనీకి సూచించిన విషయం విదితమే. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. గద్దెనెక్కడం కోసం అడ్డగోలుగా గ్యారెంటీలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి పరిపాటిగా మారిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. చేతికందినన్ని అప్పులు చేయడం.. ఆఖరికి ఉన్న ఆస్తులు జప్తు చేయించుకునే పరిస్థితికి రావడం దారుణమన్నారు. ఇది ఏ జూదగాని ఇంటి కథ కాదు.. సాక్షాత్తు హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వ తీరు అని కేటీఆర్ పేర్కొన్నారు. గ్యారెంటీలు అమలు చేయలేక, గంజాయి కూడా అమ్మకునే పరిస్థితి మొన్న! మీరు చెల్లించాల్సిన అప్పు తేల్చకపోతే, ఢిల్లీలో మీ హిమాచల్ భవన్‌ను జప్తు చేస్తాం అని హైకోర్టు నేడు తీర్పునిచ్చింది. ఎంత సిగ్గుచేటు? అని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలను నడపడానికి బదులుగా సర్కస్‌లను నడుపుతుందన్నారు. మరి తెలంగాణలో మీరు ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి మీరు ఏం విక్రయిస్తారని రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు.

# నేటి నుంచి విధుల్లో చేరనున్న 8,047 కానిస్టేబుళ్లు

## ఇందులో 2,338 మహిళా కానిస్టేబుళ్లు



**హైదరాబాద్,**
రాష్ట్రంలో కొత్తగా శిక్షణ పూర్తి చేసుకున్న 8,047 స్టైఫండరీ కానిస్టేబుళ్లు గురువారం నుంచి విధుల్లో చేరనున్నారు. ఇందులో 2,338 మంది మహిళా కానిస్టేబుళ్లు ఉన్నారు. వీరికి పోలీసు విధులతో పాటు చట్టాలపై పూర్తి అవగాహన కల్పించడం జరిగిందని రాష్ట్ర డీజీపీ జితేందర్ తెలిపారు. గత తొమ్మిది నెలలుగా వీరికి వివిధ ఆయుధాల వినియోగంతో పాటు యాంటి నక్సలైట్ మూమెంట్, గ్రేహౌండ్స్, యాంటి టెర్రరిస్టు యాక్టివిటి వంటి చర్యలలో సాయుధ శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగునంగా శాంతి భద్రతల పరిరక్షణపై కూడా వీరికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణతో పాటు కొత్తగా తీసుకొచ్చిన చట్టాలపైనా అవగాహనను కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబులళ్లను ఆయన అభినందించారు. ప్రజల అభిమతానికి అనుగునంగా చట్టపరిధిలో నిష్పక్షపాతంగా విధులు నిర్వహిస్తూ, రాష్ట్ర పోలీస్ శాఖకు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని నూతన కానిస్టేబుళ్లకు డీజీపీ దిశా,నిర్దేశం చేశారు.

# ట్రక్కులకు నిప్పు పెట్టిన మవోయిస్టులు



**న్యూఢిల్లీ,**
జార్ఖండ్‌లో బుధవారం రెండో దశ అసెంబ్లీ పోలింగ్ జరుగుతున్నది. అయితే ఆ ఎన్నికలకు ముందే మావోయిస్టులు అయిదు ట్రక్కులకు నిప్పు పెట్టారు. లతేహర్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. హెరాంజ్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న లాత్ అటవీ ప్రాంతంలో రాత్రి 1.30 నిమిషాలకు ఈ ఘటన జరిగినట్లు పోలీసులు చెప్పారు. లతేహర్‌లో బొగ్గు ప్రాజెక్టు వద్ద రవాణా కోసం వాహనాలకు నిప్పు పెట్టారు. బొగ్గును ఖాళీ చేసి తిరిగి వస్తున్న ట్రక్కులకు నిషేధిత జార్ఖండ్‌లో ప్రస్తుతి కమిటీ నిప్పు పెట్టినట్లు తెలిసింది. ఘటన పట్ల విచారణకు ఆదేశించారు. వాహనాలను దహనం చేసిన కేసులో తనిఖీలు చేపడుతున్నట్లు ఎస్పీ కుమార్ గౌరవ్ తెలిపారు. సంఘటనా స్థలం వద్ద కరపత్రాలను వదలి వెళ్లారు. ట్యూబ్డ్ కోల్ ప్రాజెక్టు వద్ద పనులు సాగాలంటే తమతో చర్చలు జరపాలని ఆ కరపత్రంలో మావోయిస్టులు పేర్కొన్నట్లు ఎస్పీ తెలిపారు

# వ్యవసాయాభివృద్ధికి చేయూత

## -మంత్రి పొంగులేటి వెల్లడి




**ఖమ్మం,**
వ్యవసాయం బాగుంటేనే అన్ని బాగుంటాయని, రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి ఇంకా బాగుంటుందని రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. రైతు రుణమాఫీ మొదలు ఉచిత కరెంట్ ధాన్యం సేకరణ వంటి విషయాల్లో ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. ధాన్యం సేకరణ, సంచులు, సకాలంలో చెల్లింపులకు ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. రైతుల నుంచి ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని, అప్పటి వరకూ కేంద్రాలు ఉంటాయని స్పష్టం చేశారు.
తెలంగాణలో పంటలు అద్భుతంగా పండుతున్నాయని అన్నారు. ఎక్కడికక్కడ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇప్పటికే గన్నీ సంచులను అందుబాటులో ఉంచామని, అవసరమైతే సంచులను తెప్పిస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రాజీలేదని గుర్తుచేశారు. అన్నదాతల సంక్షేమానికి పాటుపడుతున్న కాంగ్రెస్ సర్కార్‌కు రైతులందరూ అండగా ఉండాలని కోరారు. ఇకపోతే మత్స్యకారులకు ప్రభుత్వం అండగా ఉందన్నారు. మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. వారి సంక్షేమం కోసం రొయ్య పిల్లలు, చేప పిల్లల పంపిణీ పథకాన్ని అమలు చేస్తోందని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై పంపిణీ చేసిన విత్తనాలతో మత్స్యకారులు లబ్ది పొందుతున్నారని అన్నారు. ఈ రొయ్య పిల్లలు, చేప పిల్లలను పెంచుకొని వాటి వేట ఆధారంగా ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. ఇదిలావుంటే ఉమ్మడి జిల్లాలో ఈసారి విస్తారంగా పత్తి సాగైంది. ఇప్పుడిప్పుడే పంట చేతికి వస్తున్నది. నాలుగేళ్ల నుంచి రైతులు పత్తి సాగు విస్తీర్ణాన్ని పెంచుతూ వస్తున్నారు. గిట్టుబాటు ధరలు ఏటా పెరుగుతుండడంతో రైతులు ఈ పంటపై ఆసక్తి కనబరస్తున్నారు. ౹ా సకాలంలో వర్షాలు కురవడం, భూగర్భ జలాలు పుష్కలంగా ఉండడంతో సాగుకు ఢోకా లేకుండాపోయింది. పత్తి సాగుకు తక్కువ పెట్టుబడులు అవుతుండడంతో రైతులూ ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేపడుతున్నారు. పత్తి తీత పనులు ప్రారంభం కావడంతో కూలీలకే కాదు ఆటోలు, ట్రాలీ యజమానులకూ గిరాకీ పెరిగింది. కూలీలు తీసిన పత్తిని రైతులు మార్కెట్లకు తరలిస్తున్నారు. ఆరు నెలల పాటు ఆటో, ట్రాలీ యజమానులకు డిమాండ్ ఉంటుంది. సబ్‌యార్డులు ఉన్న దూరాన్ని బట్టి ట్రాలీ యజమానులు చార్జీలు వసూలు చేస్తున్నారు. కూలీలకు ఉపాధి లభిస్తున్నది. గతేడాది కంటే ఈ సారి ధరలు తక్కువగా ఉన్నాయి. సుజాతనగర్, జూలూరుపాడు మార్కెట్లకు భారీగా పత్తి బస్తాలు తరలివస్తున్నాయి. క్రయ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. మిల్లుల్లో యాజమాన్యాలు పత్తి ఆరబెట్టుకునేందుకు వీలుగా షెడ్లు ఏర్పాటు చేశారు. రైతుల కోసం తాగునీటి వసతి కల్పించారు. మద్దతు ధరకు మించి ట్రేడర్స్ ధరలు పెంచుతుండ డంతో రైతులు సబ్‌మార్కెట్లలో పంటను విక్రయిస్తున్నారు. నాలుగు చోట్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ రైతులు బయట మార్కెట్‌కే మొగ్గు చూపుతున్నారు.రైతులు కూలీలకు కిలోల చొప్పున లెక్కగట్టి కూలి చెల్లిస్తున్నారు. ఒక్కో కూలీ రోజుకు రూ.500 నుంచి రూ.700 వరకు సంపాదిస్తున్నారు. సబ్‌యార్డుల్లో పత్తి లోడింగ్ చేసే కూలీలు రోజుకు రూ.వెయ్యి వరకు కూలి పొందుతున్నారు. ఒక్కో సబ్‌యార్డులో వందలాది మంది పనిచేస్తున్నారు.

# 'అదానీ' విద్యుత్ ఒప్పందాలు సమీక్షించండి

## -బంగ్లాదేశ్ హైకోర్టు ఆదేశం




**ఢాకా:** అదానీ గ్రూపుతో కుదుర్చుకున్న విద్యుత్ ఎగుమతి ఒప్పందాలను సమీక్షిం చాలని, అందుకోసం ఉన్నత స్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని బంగ్లా దేశ్ హైకోర్టు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ఇంధన, న్యాయ నిపుణులతో నెల రోజుల్లో కమిటీని ఏర్పాటు చేయాలని, రెండు నెలల్లో నివేదిక అందజేయాలని జస్టిస్ ఫరా మహబూబ్, జస్టిస్ దెబాశిష్ రారు చౌదరితో కూడిన బెంచ్ క్యాబినెట్ కార్యదర్శిని ఆదేశించింది. 2017లో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం జార?ండ్‌లోని గొడ్డా జిల్లాలోని యూనిట్ నుండి అదానీ గ్రూప్ బంగ్లాదేశ్‌కు విద్యుత్‌ను ఎగుమతి చేస్తోంది. అయితే ఈ ఎగుమతులు వివాదానికి కేంద్ర బిందువుగా మారాయి. ఒప్పందం మేరకు బంగ్లాదేశ్ అధిక ధరలకు విద్యుత్‌ను కొనుగోలు చేస్తోందని నిపుణులు తెలిపారు. విద్యుత్ కొనుగోలు బకాయిలు పెద్ద మొత్తంలో పేరుకుపోయాయంటూ అదానీ గ్రూప్ సెప్టెంబరులో బంగ్లాదేశ్‌ను హెచ్చరించింది. బకాయిలు చెల్లించకపోవడంతో అదానీ గ్రూప్ ఆ దేశానికి విద్యుత్ సరఫరాను సగానికి తగ్గించిందని ఈ నెల ప్రారంభంలో వార్తలు వచ్చాయి. కాగా అదానీ గ్రూపుతో కుదుర్చుకున్న ఒప్పందాలను రద్దు చేసేందుకు ఆదేశాలు ఎందుకు జారీ చేయకూడదో వివరణ ఇవ్వాల్సిందిగా న్యాయస్థానం అధికారులను ఆదేశించింది. ఒప్పందంపై సంతకాలు చేసే సమయంలో జరిగిన చర్చలకు సంబంధించిన పత్రాలను నెల రోజుల్లో అందజేయాలని కూడా సూచించింది. అదానీ గ్రూపుతో కుదుర్చుకున్న విద్యుత్ ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాల్సిందిగా కోరుతూ బంగ్లాదేశ్ సుప్రీంకోర్ట్ న్యాయవాది అబ్దుల్ ఖయూమ్ ఈ నెల 13న దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను పురస్కరించుకొని హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. సుమారు రూ.7,200 కోట్ల బకాయిలను నవంబర్ 7వ తేదీ లోగా చెల్లించని పక్షంలో విద్యుత్ సరఫరాను పూర్తిగా నిలిపివేస్తానని అదానీ గ్రూప్ బంగ్లాదేశ్‌ను హెచ్చరించింది. అయితే ఆ తర్వాత దానిపై వివరణ ఇస్తూ బకాయిలను పూర్తిగా చెల్లించాలని తాను డిమాండ్ చేయలేదని తెలిపింది. షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో విద్యుత్ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. అదానీ గ్రూప్, బంగ్లాదేశ్ ప్రభుత్వం మధ్య కుదిరిన ఒప్పందంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యక్షంగా పాలుపంచుకున్నారా అంటూ ప్రతిపక్షాలు ప్రశ్నలు సంధించిన విషయం తెలిసిందే.

# ఉత్తర భారతంలో క్షీణిస్తున్న గాలిలో నాణ్యత

## -ప్రజలకు కళ్లమంటలు, తలనొప్పి వంటి అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు

**న్యూఢిల్లీ,**
దేశరాజధాని ఢిల్లీ సహా ఉత్తర భారతదేశంలోని పలు ప్రధాన నగరాల్లో గాలి కాలుష్యం తీవ్రంగా ఉన్న విషయం తెలిసిందే. ఢిల్లీ, యూపీ, నోయిడా, లక్నో సహా పలు ప్రధాన నగరాల్లో గాలి నాణ్యత సూచీ క్షీణించింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఏకంగా 450కుపైనే నమోదవుతోంది. తీవ్ర వాయు కాలుష్యంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. కళ్ల మంటలు, తలనొప్పి వంటి పలు అనారోగ్య పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నారు. ఇదే సమయంలో పలు నగరాలు స్వచ్ఛమైన గాలిని పీల్చుకుంటున్నాయి. దేశంలోని దాదాపు తొమ్మిది నగరాల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ చాలా మంచి కేటగిరీలో ఉంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. అతి తక్కువ కాలుష్య నగరాల జాబితాలో మిజోరాంలోని ఐజ్వాల్ తొలి స్థానంలో ఉంది. ఐజ్వాల్‌లో గాలి నాణ్యత సూచీ 26 వద్ద నమోదైంది. దీన్ని మంచి కేటగిరీ కింద భావిస్తారు. దీంతో అక్కడి నివాసితులు స్వచ్ఛమైన గాలిని పీలుస్తూ.. ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఆస్వాదిస్తున్నారు. ఐజ్వాల్ తర్వాత సిక్కింలోని గ్యాంగ్‌టక్, మేఘాలయాలోని షిల్లాంగ్ వరుసగా రెండు, మూడు స్థానాలో నిలిచాయి. ఈ



నగరాల్లో ఏక్యూఐ లెవల్స్ వరుసగా 35, 36 వద్ద నమోదయ్యాయి. ఆ తర్వాత అస్సాంలోని గువాహటిలో 40, కర్ణాటకలోని చామరాజనగర్ 41, బాగల్‌కోట్‌లో 42, కేరళ త్రిస్సూర్‌లో 43, అరుణాచల్ ప్రదేశ్‌లోని నహర్లగన్‌లో 51, అస్సాం నాగాన్ నగరంలో ఏక్యూఐ లెవల్స్ 53తో సంతృప్తికరంగా ఉంది. ఇక దేశ రాజధాని ఢిల్లీ అత్యంత కాలుష్య నగరాల్లో తొలి స్థానంలో ఉంది. ఇక్కడ గాలి నాణ్యత సూచీ తీవ్రమైన కేటగిరీలో నమోదైంది. బుధవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 422 వద్ద నమోదైంది. మంగళవారంతో పోలిస్తే.. నేడు ఏక్యూఐ లెవల్స్ 494 నుంచి 422కి పడిపోయింది. అయినప్పటికీ ఇంకా ప్రమాదకర విభాగంలోనే ఉంది.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక
3
హైదరాబాద్
గురువారం
నవంబర్ 21-11-2024
www.journalistdiarytelugu.com

# మహారాష్ట్ర, జార్ఖండ్‌ల్లో మళ్ళీ ఎన్‌డీఏకే పగ్గాలు

(మొదటి తరువాయి)

మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి విజయం సాధిస్తుందని అంచనా వేయగా, జార?ండ్‌లో ఎన్‌డీఏకే తిరిగి అధికారమని ఈ సర్వేలు వెల్లడించాయి. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమిదే మహారాష్ట్రలో అధికారమని మరికొన్ని పోల్స్ పేర్కొన్నాయి. మహాయుతి కూటమికి పీపుల్స్ పల్స్, చాణక్య, మాట్రిజ్ సర్వేలు స్పష్టమైన మెజారిటీని కట్టబెట్టాయి. అదే సమయంలో లోక్‌సాహి మరాఠీ, దైనిక్ భాస్కర్ సంస్థలు మాత్రం ప్రతిపక్ష ఎంవీఏ కూటమికే మొగ్గు చూపాయి.

288సీట్లు గల మహారాష్ట్రలో మెజారిటీ రావాలంటే 145సీట్లు రావాలి. 81 సీట్లు గల జార?ండ్‌లో మెజారిటీకి 41సీట్లు అవసరం. 23న ఓట్ల లెక్కింపు జరగనుంది. జార?ండ్‌లో 81 సీట్లకు గానూ కాంగ్రెస్-జెఎంఎం కూటమికి 53సీట్లు వస్తాయని ఆక్సిస్ మై ఇండియా అంచనా వేసింది. బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏకు కేవలం 25సీట్లే వస్తాయని ఇతరులకు మూడు సీట్లు వస్తాయని పేర్కొంది. పలు వార్తా సంస్థలతో కలిసి మాట్రిజ్ ఎగ్జిట్ పోల్స్ నిర్వహించింది. మహారాష్ట్రలో బీజేపీకి 150 నుంచి 170 సీట్లు వస్తాయని జోస్యం చెప్పింది. 48శాతం ఓట్లు లభిస్తాయని పేర్కొంది. కాంగ్రెస్, ఇతర మిత్రపక్షాలకు కేవలం 110 నుంచి 130 సీట్లు వస్తాయని పేర్కొంది. ఈ కూటమికి 42శాతమే ఓట్లు లభిస్తాయని తెలిపింది. పది శాతం ఓట్లతో ఇతరలకు 8 నుండి 10సీట్లు ఇచ్చింది.

ఇక జార?ండ్‌లో ఎన్‌డీఏకు 42 నుంచి 47సీట్లు వస్తాయని మాట్రిజ్ ఎగ్జిట్ పోల్స్ పేర్కొన్నాయి. ఇండియా బ్లాక్‌కు కేవలం 25 నుంచి 30 సీట్లు మాత్రమే వస్తాయని పేర్కొంది. మహాయుతికి 175 నుంచి 195సీట్లు వస్తాయని పీపుల్స్ పల్స్ సర్వే అంచనా వేసింది. ఎంవీఏకు కేవలం 85 నుండి 112 సీట్లు వస్తాయని, ఇతరులకు 7-12 సీట్లు వస్తాయని చెప్పింది. జార?ండ్‌లో ఎన్‌డీఏకు 44-53 సీట్లు, ఇండియా బ్లాక్‌కు 25-37సీట్లు, ఇతరులకు 5-9సీట్లు వస్తాయని అంచనా వేసింది. ఇండియా బ్లాక్‌కు 45శాతం ఓటు వాటా రాగా, ఎన్‌డీఏకు 37శాతం ఓటు వాటా లభిస్తుందని ఆక్సిస్ మై ఇండియా జోస్యం చెప్పింది.

పి-ఎంఎఆర్‌క్యు అనే మరో సంస్థ మహారాష్ట్రలో ఎన్‌డీఏకు 137-157సీట్లు వస్తాయని అంచనా వేసింది. అదే సమయంలో ఇండియా బ్లాక్‌కు చెందిన ఎంవిఎకు 126-146సీట్లు, ఇతరులకు 2-8సీట్లు వస్తాయని అంచనా వేసింది. ఎలక్టోరల్ ఎడ్జ్ నిర్వహించిన ఎగ్జిట్ పోల్ ఎంవీఏకు 150 స్థానాలు కట్టబెట్టింది. మహాయుతికి 121 సీట్లు, ఇతరులకు 20సీట్లు వస్తాయని పేర్కొంది.

పోల్ డైరీ అంచనాల ప్రకారం మహారాష్ట్రలో ఎన్‌డీఏకు 122-186, ఎంవిఎకు 69-121, ఇతరులకు 12-29 సీట్లు వస్తాయి.

చాణక్య స్ట్రాటజీస్ సర్వే ప్రకారం, మహాయుతికి 152-160, ఎంవీఏకు 130-138, ఇతరులకు 6-8 సీట్లు వస్తాయి.

మహారాష్ట్రలో మహాయుతి, ఎంవిఎ మధ్య హోరాహోరీ పోరు వుంటుందని లోక్‌షాహి రుద్ర సర్వే పేర్కొంది. వరుసగా 128-142సీట్లు, 125-140 సీట్లు లభిస్తాయని పేర్కొంది. ఇతరులకు 18నుండి 23వరకు సీట్లు రావచ్చని అంచనా వేసింది. లోక్‌పాల్ నిర్వహించిన ఎగ్జిట్ పోల్ ప్రకారం 37-40శాతం ఓట్ల వాటాతో మహాయుతి 115-128 స్థానాలు గెలుస్తుందని అంచనా వేసింది.

43 నుండి 46శాతం ఓట్ల వాటాతో 151 నుండి 162 మధ్య సీట్లు గెలిచి ఎంవిఎ విజయం సాధిస్తుందని పేర్కొంది. 16 నుంచి 19శాతం ఓట్ల వాటాతో ఇతరులు ఐదు నుంచి 14సీట్లు గెలుపొందుతారని అంచనా వేసింది. ఉత్తరప్రదేశ్‌లోని 9 అసెంబ్లీ స్థానాలకు నిర్వహించిన ఉప ఎన్నికల్లో బీజేపీ ఐదు నుంచి ఏడు స్థానాలు గెలుచుకుంటుందని కొన్ని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. ఢిలీ యూనివర్సిటీకి చెందిన సెంటర్ ఫర్ గ్లోబల్ స్టడీస్ (సీజీఎస్) నిర్వహించిన సర్వే మహారాష్ట్రలో మహాయుతి అలయన్స్‌కు, జార?ండ్‌లో ఎన్‌డీఏకు విజయం కట్టబెట్టింది.

# మీరేం చేశారో మేమేం చేశామో లెక్క తేలుద్దాం

(మొదటి తరువాయి)

రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం రూ.679 కోట్లతో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం అక్కడే రాజన్న ఆలయ చెరువు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. ఆనాడు పాదయాత్రలో భాగంగా వేములవాడ రాజన్నను దర్శించుకుని మాట ఇచ్చానని, ఇందిరమ్మ రాజ్యంలో ఇప్పుడీ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. గత సర్కారు పడావు పెట్టిన ప్రాజెక్టులన్నీ పూర్తి చేసుకుంటూ వస్తున్నామని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్ష చేస్తున్నారన్నారు. నియోజక వర్గంలోని కలికోట సూరమ్మ ప్రాజెక్టును పూర్తి చేసి లక్ష ఎకరాలకు సాగు నీరు అందిస్తామని చెప్పారు. పదేండ్లలో రూ.20లక్షల కోట్లు ఖర్చు చేసిన కేసీఆర్.. రూ.100 కోట్లతో వేములవాడ ఆలయ అభివృద్ధి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. వరి వేసుకుంటే ఉరే అని చెప్పిన చరిత్ర కేసీఆర్‌దని, ఇప్పుడు అదే వరి ధాన్యం 66 లక్షల ఎకరాల్లో కోటీ 53లక్షల మెట్రిక్ టన్నులు పండిందని వివరించారు.



### కేటీఆర్ ఊచలు లెక్కపెట్టక తప్పదు

'భూ బదలాయింపులపై హరీశ్‌రావు లెక్క చెప్పాలి. అన్ని లెక్కలూ తీయిస్తున్నాం. కొండపోచమ్మ నుంచి కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు కాల్వ ద్వారా నేరుగా నీళ్లు వెళు_న్నాయి. ప్రజలు అధికారం ఇస్తే ఇదేనా మీరు చేసింది? డ్రగ్స్ తీసుకున్న వారు ఇంట్లో దొరికితే కేసు పెట్టకూడదా? బావ మరిది తాగి తందనాలు ఆడితే.. కేటీఆర్ ఎలా సమర్థిస్తారు? విదేశీ మద్యంతో దొరికితే కేసు పెట్టకూడదా? చట్టం అందరికీ సమానమే కేటీఆర్' అని అన్నారు. పరిశ్రమలు వస్తే ఆ ప్రాంత పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని భూ సేకరణ చేస్తున్నామని, అందుకు అధికారులు వస్తే దాడి చేస్తారా? అంటూ ప్రశ్నించారు. 'నా నియోజక వర్గంపై కేసీఆర్‌కు ఎందుకంత కక్ష? నేనేమీ లక్ష ఎకరాలు సేకరించ లేదు. సేకరిస్తానన్నది నాలుగు గ్రామాల్లో 1100 ఎక రాలు మాత్రమే' అని చెప్పారు. 'నీ ఉరుకులాటలు గమనిస్తూనే ఉన్నా.. ఎంత దూరం ఉరుకుతారో నేనూ చూస్తా. భూ సేకరణపై కుట్ర చేసినందుకు కేటీ ఆర్ ఊచలు లెక్కపెడతారు' అని హెచ్చరించారు. రంగనాయకసాగర్ వద్ద హరీశ్‌రావు ఫామ్‌హౌస్ కట్టుకున్నారని, భూ సేకరణ కోసం తీసుకున్న భూమిని హరీశ్‌రావు పేరు మీదకు రాయించుకున్నది నిజం కాదా? అని ప్రశ్నించారు.

### పార్లమెంటుకు పంపినా రూపాయీ తేలేని 'బండి'

'పొన్నం ప్రభాకర్‌ను ఎంపీగా గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రం సాధించారు. కరీంనగర్‌లో బీజేపీ ఎంపీని గెలిపిస్తే జిల్లాకు ఏం ఒరిగింది. రెండుసార్లు పార్లమెంట్‌కు ఇక్కడి నుంచి బండి సంజరుని పంపిస్తే రూపాయి పని కూడా చేయలేదు' అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. కనీసం పార్లమెంట్‌లోనైనా ప్రశ్నించారా? ఈ ప్రాంత అభివృద్ధికి చిల్లి గవ్వనైనా తెచ్చారా..? అంటూ ప్రశ్నించారు. అంతకు ముందు మూడుసార్లు బీఆర్‌ఎస్ ఎంపీలను గెలిపిస్తే వాళ్లు కూడా కరీంనగర్‌కు చేసిందేమీ లేదని అన్నారు. దేశానికి ప్రధానిని అందించిన గడ్డ కరీంనగర్ అని, పరిపాలన ఎలా ఉంటుందో నర్సింహారావు చూపించారని అన్నారు.

### త్వరలోనే మిగతా రుణాలు మాఫీ :వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల

రూ.30 వేల కోట్ల రైతు రుణాలకుగాను రూ.18 వేల కోట్లు మాఫీ చేశామని, మిగిలిన రూ.12 వేల కోట్ల రుణాలు త్వరలోనే మాఫీ చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తెలిపారు. గతంలో 20 శాతమే సాగైన సన్నరకం వడ్లు రూ. 500 బోనస్ ప్రకటనతో ఇప్పుడు 60 శాతం సాగయ్యాయని తెలిపారు.

రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే నాలుగేండ్లలో రూ.లక్ష కోట్లతో నాలుగు లక్షల ఇండ్లు నిర్మించడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని చెప్పారు. ఇక్కడి మధ్య మానేర్‌లో నిర్వాసితులకు 4696 ఇండ్లకు రూ.250 కోట్లు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో '2024 రోల్ మోడల్ రెవెన్యూ చట్టం' తీసుకురాబోతు న్నామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్య నారాయణ, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకుర్, డాక్టర్ సంజరు కుమార్, ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్, డీజీపీ జితేందర్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొన్నారు.

### 50వేల ఉద్యోగాల్లో ఒక్కటి తగ్గినా క్షమాపణ చెబుతా..

పదేండ్లలో 2లక్షల ఉద్యోగాలు ఇచ్చా మని కేసీఆర్ అబద్ధపు లెక్కలు చెప్పారని, తాము అధికారంలోకి వచ్చిన ఈ పది నెలల కాలంలో ఇచ్చిన 50 వేల ఉద్యోగాలను లెక్క కట్టి చూపిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఒక్క తల తగ్గినా తాను క్షమాపణ చెప్పేందుకు సిద్ధంగా ఉన్నానంటూ సవాల్ విసిరారు. రూ.11వేల కోట్ల రుణమాఫీకి కేసీఆర్ ఐదేండ్లు తీసుకున్నారని, 25 రోజుల్లో తాము 23 లక్షల కుటుంబాలకు రూ.18వేల కోట్లు రుణమాఫీ చేశామని వివరించారు. ఈ లెక్కలన్నీ బయటకు తీసి చర్చకు పెడతామని, ధైర్యం ఉంటే నిజాన్ని ఎదుర్కొనే సత్తా ఉంటే అసెంబ్లీకి రావాలని కేసీఆర్‌కు సవాల్ విసిరారు. 'ఏలేశ్వరం పోయినా శనేశ్వరం వదల లేదన్నట్టుగా' బీఆర్‌ఎస్‌ను ఓడించినా వాళ్ల తీరు మారలేదని ఎద్దేవా చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వారి సంగతి తేలుస్తామన్నారు.

# అడ్డదారుల్లో సీఎంఅయిన రేవంత్ రెడ్డి

(మొదటి తరువాయి)

మాట్లాడారు. రేవంత్ రెడ్డి నిన్న వరంగల్ ప్రసంగంలో 50 సార్లు కేసీఆర్ పేరు జపం చేశాడు. ప్రజలు కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటున్నారు. ఓటమి భయం మొదలై కేసీఆర్‌పై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్‌కు రేవంత్ రెడ్డికి నక్కకు నాగలోకానికి ఉన్న వ్యత్యాసం ఉంది. ఈ రాష్ట్రానికి నువ్వు ముఖ్యమంత్రి అయ్యావు అంటే అది కేసీఆర్ పెట్టిన భిక్షనే. కేసీఆర్ ఆదేశిస్తే మూడుసార్లు రాజీనామా చేశాను. పంద్రాగస్టు లోపల పూర్తి రుణమాఫీ నువ్వు చేసుంటే రైతుల కోసం నేను రాజీనామా చేసేవాడిని. నిన్న వరంగల్ సభలో ఏదైనా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తారేమో అని ఆశపడ్డాను. పూర్తి రుణమాఫీ చేస్తానని చెప్తాడేమో అనుకున్నాము కానీ చెప్పలేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. మహబూబ్ నగర్ బిడ్డనని చెప్పుకుంటూ మహబూబ్ నగర్ పేరును చెడగొడుతున్నాడు రేవంత్ రెడ్డి. మాటతప్పి పాలమూరు పేరు చెడగొడుతున్నాడు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి అబద్దాల నోటికి మొక్కాలి. అబద్దాలు ఆడడమే రేవంత్ రెడ్డి డిఎన్ఏ. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరు ఏమీ కోల్పోలేదు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. రైతుబంధు, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, బతుకమ్మ చీరలు, దళిత బంధును ప్రజలు కోల్పోయారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

# గ్రూప్-1పిటిషన్లపై హైకోర్టు విచారణ

(మొదటి తరువాయి)

అన్ని కేసులు కలిపి వింటామని జడ్జిలు చెప్పారు. అన్ని పిటిషన్లను అదే వారంలో కంప్లీట్ చేద్దామని జడ్జిలు చెప్పినట్లు సమాచారం. ఈ పిటిషన్లపై కౌంటర్‌లకు ప్రభుత్వ తరపు అడ్వకేట్లు సిద్ధంగా ఉండాలని జడ్జిలు చెప్పారు. వాదనలకు పిటిషనర్ల తరపు అడ్వకేట్ సుధీర్‌కు కూడా అవకాశం ఇస్తామని జడ్జిలు వెల్లడించారు.

# కులగణన 78 శాతం పూర్తి

(మొదటి తరువాయి)

సర్వేలో ములుగు జిల్లా ప్రథమస్థానంలో ఉండగా జనగాం, నల్గొండ జిల్లాలు ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉన్నాయని పేర్కొన్నారు. కామరెడ్డిలో 93.3 శాతం, మంచిర్యాల 93.2 శాతం, యాదాద్రి భువనగిరి 92.3 శాతం, నిజామబాద్ 91 శా తం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 90.9 శాతం జగిత్యాల 90.6 శాతం చొప్పున సర్వే పూర్తి చేశారని వివరించారు. గ్రేటర్ హైదరా బాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో 25,05, 517 నివాసాలు సర్వే చేయల్సి వుండగా, ఇప్పటి వరకు 13,91, 817 నివాసాల్లో (55.6 శాతం) సర్వే పూర్తయినట్టు తెలిపారు.

# రాష్ట్రాన్ని దివాళా తీయించారు

(మొదటి తరువాయి)

గ్యారెంటీలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి పరిపాటిగా మారింది.
చేతికందినన్ని అప్పులు చేయడం, ఆఖరికి ఉన్న ఆస్తులు జప్తు చేయించుకునే పరిస్థితికి రావడం దారుణం. ఇది ఏ జూదగాని ఇంటి కథ కాదు. సాక్షాత్తు హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వ తీరు. అదే రీతిలో రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన సాగుతోంది. తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి ఏమేం విక్రయిస్తారో రాహుల్ గాంధీ చెప్పాలి" అని కేటీఆర్ ప్రశ్నించారు.

# రాబోయే వారం రోజులపాటు ఎముకలు కొరికే చలి

(మొదటి తరువాయి)

సీజనల్ వ్యాధులు విజృంభించే ఛాన్స్ ఉండటంతో నగరవాసులు బెంబేలెత్తిపోతున్నారు. హైదరాబాద్‌పై చలి పగబట్టింది. జంటనగరాల్లో చలి తీవ్రత పెరిగింది. నగరశివారులో గత రెండు, మూడు రోజుల నుంచి కోల్డ్ వేవ్స్ వణికిస్తున్నాయి. ఇది మరో వారం రోజుల పాటు కొనసాగే అవకాశం ఉంది. చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. దీంతో ఉదయం పూట మార్నింగ్ వాకర్స్, ఇంటి నుంచి బయటకి వెళ్లే ఉద్యోగస్తులు వణికిపోతున్నారు. హైదరాబాద్ నగర శివారులోని ఇబ్రహీంపట్నంలో రికార్డ్ స్థాయిలో 11.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రాజేంద్రనగర్‌లో 12.4, %దీఎజుూ%లో 12.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. వచ్చే వారం రోజుల్లో చలి తీవ్ర మరింత పెరిగే ఛాన్స్ ఉందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించడంతో జనం వణికిపోతున్నారు. ఎముకలు కొరికే చలితో నరకం చూడటం గ్యారంటీ అని బెంబేలెత్తిపోతున్నారు. హైదరాబాద్‌తో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు తగ్గాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. అటు దక్షిణ తెలంగాణలో సాధారణ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్‌లో చలి పులి వణికిస్తుంది. సింగిల్ డిజిట్‌కు పడిపోయింది ఉష్ణోగ్రత. కొమురంభీం జిల్లా సిర్పూర్ యులో రికార్డ్ స్థాయిలో 9.7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు అయింది. గిన్నెదరి 10.3 , తిర్యాణి 10.8, కెరమెరి 12.3, వాంకిడి 12.5, ఆసిపాబాద్ 12.7 , జైనూర్ 13.7 గా ఉష్ణోగ్రత నమోదయ్యింది. మంచిర్యాల జిల్లా జన్నారంలో 13.5, ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ 11.5, బేల 11.9, చాప్రాల 12.1, అర్లి టి 12.1 సెంటిగ్రేట్ ఉష్ణోగ్రత నమోదయింది. మరోవైపు శీతాకాలంలో సీజనల్ వ్యాధులు చుట్టుముడతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వింటర్‌లో శ్వాసకి సంబంధించిన సమస్యలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయని హెచ్చరిస్తున్నారు. వీటి పట్ల జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని, హెల్తీ ఫుడ్ తీసుకోవాలని సూచిస్తున్నారు. వారం రోజుల పాటు చలి తీవ్రత పెరిగే అవకాశం ఉండటంతో ఇటు హైదరాబాద్‌వాసులతో పాటు ఉత్తర తెలంగాణ ప్రజలు వణికిపోతున్నారు. సీజనల్ వ్యాధులు విజృంభించే అవకాశం ఉండటంతో భయంతో బెంబేలెత్తిపోతున్నారు.

# ఏపీ ప్రజలు ఇచ్చిన విజయాన్ని ఎప్పుడు మరిచిపోను

(మొదటి తరువాయి)

2024 ఎన్నికల్లో ప్రజల తిరుగుబాటు కనిపించిందని తెలిపారు. "నాలుగు దశాబ్దాలుగా నన్ను ఆదరించారు. అందరికంటే ఎక్కువ సార్లు నన్ను ప్రజలు సీఎం చేశారు. ఎన్నో ఇబ్బందులు పెట్టారు.. జైలుకు కూడా పంపారు. బాంబు దాడి నుంచి శ్రీవారే నన్ను కాపాడారు. నేను ఏ తప్పూ చేయలేదు. సీఎం అయ్యాక రాష్ట్రాన్ని బాగు చేస్తారా.. చేయగలుగాతాము అనే నమ్మకం ఉందా అని పలువురు నన్ను అడిగారు. నేను పారిపోను.. పారిపోలేను. అధికారం ఉన్నా.. అధికారం లేకపోయినా ప్రజల కోసమే పనిచేశాను. ఇప్పుడు కూడా ప్రజలు తీర్పు ఇచ్చి నన్ను గెలిపిస్తే.. అభివృద్ధి చేసి తీరుతాను అని ప్రతిజ్ఞ చేసి ముందుకు వచ్చాను" అని సీఎం పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. రాత్రికి రాత్రి ఏదీ జరిగిపోదన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్‌పైకి వెళ్లిందన్నారు. కీలక సమయంలో ప్రజలు ఘన విజయం అందించారని చెప్పారు. ఢిల్లీలో పరపతి పెరిగిందని.. కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తోందన్నారు. రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిన పడుతోందన్నారు. 64 లక్షల మందికి పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి రాగానే పెన్షన్లు రూ.4వేలకు పెంచామని చెప్పారు. విజయవాడ వరదల సమయంలో సీఎం సహాయనిధికి రూ.500 కోట్లు విరాళంగా వచ్చాయన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులు శాపాలుగా మారాయన్నారు. ఎంత తవ్వితే అన్ని తప్పులు బయటపడుతున్నాయన్నారు. వైసీపీ అప్పులతో ఏపీ వెంటిలేటర్‌పైకి వెళ్లిందని విమర్శించారు.

## సంపాదకీయం

# ధాన్యం సేకరణలో ఏటా దగా !


ఏటా ధాన్యం అమ్మకాల్లో రైతులు నానా యాతన పడుతున్నారు. మద్దతు ధరలను మిల్లర్లు మింగేస్తున్నారు. దళారులు దగా చేస్తున్నారు. మార్కెట్ కమిటీలు ఉత్సవ విగ్రహాలుగా మారాయి. ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయి. దీంతో అన్నదాతలు అష్టకష్టాలు పడి పండించిన పంటలను అమ్ముకోవడంలో నానా కష్టాలు పడుతున్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదు. ఏ ప్రభుత్వం వచ్చినా హడావిడి చేస్తోందే తప్ప రైతులకు అండగా నిలబడి ధాన్యం కొనేలా చేయలేకపోతోంది. కేంద్రం ఏనాడు కూడా సక్రమంగా ధాన్యం కొనేగోళ్లకు సంబంధించిన విషయాన్ని పట్టించుకోవడం లేదు. ఇకపోతే అన్నదాతల అవసరాలు, అమాయ కత్వాన్ని ఆసరాగా చేసుకొని దళారులు అందినకాడికి దండుకోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. పంటల సాగు విస్తీర్ణం, దిగుబడి అంచనా అధికారులకు ముందే తెలిసినా.. ముందుచూపు లేకపోవడంతో రైతులు నష్టపోవాల్సి వస్తుంది. పంట వేసిన తర్వాత సుమారు 3, 4 నెలల పాటు సమయం ఉంటుంది. కాని ఏటా పంట కొనుగోళ్లలో జాప్యం జరుగుతూనే ఉంది. ముందుచూపుతో పంట చేతికొచ్చే సమయానికే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే రైతులు నష్టపోయే అవకాశం ఉండదు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించినా.. ఎలాంటి ప్రయోజనం ఉండదని రైతులు అంటున్నారు. దీనిని పాలకులు చోద్యంగా చూస్తున్నారు. పాలకులు తమ రాజకీయ విన్యాసాలకు ప్రజలను ఎలా మోసం చేస్తారో స్పష్టంగా కనిపిస్తోంది.తెలంగాణలో జిల్లాకో ఇద్దరు ముగ్గురు మంత్రులు ఉన్నా ఇదే దుస్థితి నెలకొంది. ఎపిలోనూ ధాన్యం మద్దతు ధరల కోసం రైతులు అగచాట్లు పడుతున్నారు. తేమ ఉందనో తాలు ఉందనో ఇబ్బందులు పెడుతున్నారు. దడవాయి లాంటి పద్దతి ఇక మరింత కృంగదీస్తోంది.ఇలా ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు ఎప్పుడూ అన్యాయమే జరుగు తోంది. ఏటా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పంటలు చేతికి వచ్చినా సజావుగా కొనుగోళ్లు జరుగుతాయన్న భరోసా లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ధాన్యం కొనుగోళ్లు జరపాలని అప్పుడే అక్కడక్కడా ఆందోళనలు చేస్తున్నారు. మార్కెట్ కమిటీలు సక్రమంగా వ్యవహరిస్తే ఇలాంటి పరిస్థితి రాదు. కానీ ధాన్యం కొనుగోళ్లపై మాటలే తప్ప స్పష్టత ఇవ్వడం లేదు. పైకి మాత్రం ఆదేశాలు వచ్చాయని హడావిడి చేస్తున్నారు. రాజకీయపార్టీల బలాబలాల ప్రదర్శనగా రైతుల సమస్యలు ఉన్నాయి. వారికి అండగా ఉంటామన్న మాటలే తప్ప చేతల్లో కానరావడం లేదు. ఇప్పుడు ధాన్యం సేకరణ విషయంలో రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ ఆందోళనలకు దిగింది. అయినా మార్పు లేదు. గతంలో జాతీయ ధాన్యం సేకరణ విధానం కోసం రైతులు చేసిన పోరాటం కేంద్రంపై రాజకీయ పోరాటంగానే బిజెపి భావించింది. అయినా ధాన్యం సేకరణలో ఓ జాతీయ విధానం అన్నది నేటికీ రూపుదాల్చలేదు. కనీసం వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో అయినా ధాన్యం సేకరణపై స్పష్టమైన విధానాలు అవలంబించేలా చర్యలకు డిమాండ్ చేయాలి. ఒక్క ధాన్యం కొనుగేళ్లే కాదు.. అనేకానేక విషయాల్లో కేంద్రాన్ని నిలదీయాల్సిందే. దేశంలో ప్రధాని మోడీ విధానాల కారణంగా ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. బతకడానికే కష్టపడుతున్నారు. ధాన్యం దిగుబడులు పెరుగుతున్నా ప్రజలకు ఆహారభద్రత దక్కడంలేదు. దేశంలో నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరగుతున్నాయి. ఇటీవల బియ్యం ధరలు మళ్లీ పెరిగాయి. సన్నబియ్యం ధరలు ఏకంగా 68కి చేరువయ్యాయి. పెట్రో, డీజిల్, గ్యాస్ ధరలతో మొత్తంగా అన్ని సరకుల ధరలు పెరిగి సామాన్యులు నానాయాతనలు పడుతున్నారు.నిజానికి వ్యవసాయంపై జాతీయ విధానం రావాల్సిందే. ధాన్యం కొనుగోళ్లలో పారదర్శక విధానం రావాలి. వ్యాయసాయ దిగుముతలను తగ్గించుకుని..ఎగుమతులను పెంచుకోవాలి. వంటనూనెలను దిగుమతిని ఆపేయాలి. దేశీయంగా నూనె గింజల ఉత్పత్తికి ప్రోత్సాహం ఇవ్వాల్సిందే. ఇవన్నీ చర్చించడానికి కేంద్రం పై అన్ని రాష్ట్రాలు కలసి ఒత్తిడి తేవాలి. జాతీయ పంటల విధానం కోసం పోరాడాలి. అన్ని రాష్ట్రాల్లో ఏకాభిప్రాయం రావాలి. కానీ అలా జగరడం లేదు. ఎవరి రాజకీయ ప్రయోజనాలు వారు చూసుకుంటు న్నారే తప్ప ప్రజలను పట్టించు కోవడం లేదు. పంజాబ్‌లో ధాన్యాన్ని కొనుగోలు చేసిన తరహాలోనే దేశమంతటా ఒకే విధానాన్ని అమలు చేస్తున్నామని కేంద్రం తెలిపింది. అయితే ఇందులో ఎవరిది తప్పు..ఎవరిది కరెక్ట్ అన్నది తేల్చాలి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ నేటిదాకా ఒకే విధానం అమల్లో ఉండడం వల్ల ధాన్యం సేకరణలో మార్పులు చోటు చేసుకోవడం లేదు. రాష్ట్రాలుతమ అవసరాలకు వినియోగించుకోగా మిగిలిన బియ్యాన్ని సెంట్రల్ పూల్ కింద ఎఫ్‌సీఐకి అప్పగిస్తున్నాయని కేంద్ర అధికారులు చెబుతున్నారు. జాతీయవిధానం కావాలంటే అందుకు ప్రత్యామ్నాయంగా ఆయా రాష్ట్రాలను కలుపుకుని పోరాడాలి. వరి కొనుగోళ్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య విమర్శల పర్వం ఇకముందు తగదు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన వైఖరి తీసుకొని.. రైతులకు భరోసా కల్పించాలి. అనేకచోట్ల మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు వరికి ప్రత్యామ్నాయ పంటలను కూడా సాగు చేస్తున్నారు. పలు జిల్లాల్లో భారీగా ఆరుతడి పంటలను ఎక్కువగా సాగు చేశారు. ఇందులో ప్రధానంగా జొన్న, మొక్క జొన్న, శనగ, పత్తి తదితర పంటలు సాగయ్యాయి. ఈసారి వాతావరణ పరిస్థితులు అనుకూలించడం, సరిపడా నీటితడులు అందడంతో దిగు బడులు ఆశాజనకంగానే కనిపిస్తు న్నాయి. ప్రతీసారి కొనుగోళ్ల పక్రియ ఆలస్యం కావడంతో సగంపంట దళారుల పాలవుతూనే ఉంది. ఈసారి కూడా అవే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సగం పంట అమ్మిన తర్వాత ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే ప్రయోజనం ఉండదు. . ఇప్పటికే పంట నూర్పిడి చేసిన రైతులు.. బయట మార్కెట్‌లో దళారులను ఆశ్రయించి దిగుబడులను అమ్మేసుకుంటున్నారు. దళారులు ఇంటికే వచ్చి రైతులను మభ్యపెడుతూ తక్కువ ధరకే పంటను కొనుగోలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. చివరి నిముషంలో కొనుగోళ్లు చేపట్టడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇకనైనా సకాలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, ధాన్యం సేకరణపై స్పష్టమైన విధానం అవలంబించి న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

# కులగణన స్ఫూర్తి గ్రహించక కువిమర్శలు!



రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే ఎన్నో విప్లవాత్మక సామాజిక నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్నది. లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా కులగణన జరగాలన్న డిమాండ్‌ను తెరపైకి తెచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో కూడా కులగణన చేపడతామన్న అంశాన్ని పొందుపరిచింది. కాంగ్రెస్ మేనిఫెస్టో 'పాంచ్ న్యాయ్'లో భాగంగా 'హిస్సేదార్ న్యాయ్'లో దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని, రిజర్వేషన్‌పై ఉన్న 50శాతం పరిమితిని తొలగిస్తామని రెండు కీలకమైన వాగ్దానాలను రాహుల్‌గాంధీ చేశారు. ఆయన ఆలోచనలకు రూపంగా తెలంగాణలో మహోన్నతమైన కులగణన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి నవంబర్ 6న శ్రీకారం చుట్టారు వెనుకబడిన తరగతుల ఆర్థిక స్థితిగతులను తెలుసుకోవడానికి భూసాని వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో డెడికేషన్ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళు తోంది. ఇందుకుగాను రూ.150 కోట్లను కేటాయించగా, 80 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు సర్వేలో భాగస్వాములవుతూ, ప్రజల నుంచి సమాచారాన్ని సేకరిస్తున్నారు. 1953లో కాకా కలేల్కర్ కమిషన్, 1978లో మండల్ కమిషన్, 2017లో జస్టిస్ రోహిణి కమిషన్‌లు కూడా సామాజిక ఆర్థిక అసమానతలు తెలుసుకోవడానికి కులగణన జరగాలని అభిప్రాయపడ్డాయి. తెలంగాణలో దాదాపు 154పైగా బీసీ కులాలు, ఉప కులాలు ఉన్నాయి. ఇప్పటికీ కనీస గుర్తింపుకు నోచుకోని కులాలు ఉన్నాయి. ఇవన్నీ సామాజికంగాను, ఆర్థికంగాను, అక్షరాస్యతలోను వెనుకబడి ఉన్నాయి. రాజకీయపరంగా, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందక, సరైన గుర్తింపు లేక దుర్భర జీవనాన్ని కొనసాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కులగణనతో అలాంటి వారి జీవన విధానం మారనున్నది. ఓటు బ్యాంకు రాజకీయాలకు స్వస్తి పలుకుతూ ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడంలోనూ, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో అర్హులకు అందేట్టు చేయడంలోనూ ఈ కుల గణన సర్వే ఎంతో కీలకం కానున్నది. గతంలో కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తొలినాళ్ళలో సమగ్ర కుటుంబ సర్వే చేపట్టారు. కానీ ఆ గణాంకాలను స్వార్థపూరిత కుల రాజకీయాలకు వాడుకున్నారు తప్పితే రాష్ట్ర ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు. ప్రతిపక్ష పార్టీలు సదరు గణాంకాలు రాష్ట్ర ప్రజలకు తెలియపరచాలని ఎంత మొత్తుకున్నా ఏనాడూ వెల్లడించలేదు. కేవలం కులాలను ఓటు బ్యాంకుగా మార్చుకున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల ఆర్థిక జీవన విధానం మారాలి. దామాషా ప్రకారం ఎవరికి దక్కాల్సిన వాటా వారికి దక్కాలి. అందుకు ఈ కులగణన గణాంకాలు ఉపయోగపడతాయి. కులగణనపై విపక్షాలు బురదజల్లే ప్రయత్నాలు ఇప్పటికే మొదలుపెట్టాయి. అసంబద్ధమైన ప్రశ్నలకు ఎక్కుపెడుతున్నాయి. పైపైన కులగణనకు తాము అనుకూలం అంటూనే ప్రజల మదిలో అనుమానాలను రేకెత్తించే విధంగా గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి. ప్రభుత్వం సోషియో ఎకానమీ ప్రకారం సర్వే చేస్తోంది. గతంలో బిహార్ రాష్ట్రంలో కులగణన గణాంకాల ఆధారంగా 34 శాతం మంది ప్రజల రోజువారీ ఆదాయం 200 రూపాయలని తేలింది. అంటే నెలకు రూ. 6వేలు సంపాదిస్తున్నారు. అక్కడ జనాభా ప్రకారం బీసీల రిజర్వేషన్ 33 శాతం నుంచి 42 శాతానికి పెంచారు. ఎస్సీల రిజర్వేషన్ 17 శాతం నుంచి 23 వరకు పెంచారు. అలాగే ఇక్కడ కూడా ప్రభుత్వం ప్రజల ఆర్థిక స్థితిగతులను తెలుసుకునేందుకు వివరాలు సేకరిస్తున్నదే తప్ప గత బీఆర్ఎస్ ప్రభుత్వంలా వివరాలు దాచి పబ్బం గడుపుకోవడానికి కాదు. బీసీలు రాజకీయంగా వెనుకబడి ఉన్నారన్నది వాస్తవం. రానున్న స్థానిక ఎన్నికల్లో దామాషా ప్రకారం వారు రాజకీయ అవకాశాలను అందుకుంటారు. 2018లో పార్లమెంట్ సాక్షిగా రక్షణ శాఖ మంత్రి రాజనాథ్‌సింగ్ జనాభా గణనలో భాగంగా ఎస్సీ, ఎస్టీ కులగణన చేపడతామని చెప్పారు. కానీ ఓబీసీ కుల గణన చేపట్టబోమని స్పష్టం చేసారు. దీన్ని బట్టి చూస్తే బీజేపీ స్టాండ్ ఏమిటన్నది అర్థం అవుతుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బీసీ వర్గానికి చెందిన వారైనప్పటికీ సర్వేకు విముఖత వ్యక్తం చేయడం గమనార్హం. లౌకిక దేశంలో మతాల ప్రాతిపదికన ఓట్లు దండుకోవడానికి రాజకీయాలు చేయడమే బీజేపీకి ప్రధాన ఎజెండాగా మారింది. ఆడలేక మద్దెల దరువు అన్నట్టూ - దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని రాహుల్‌గాంధీ కోరితే%-% బీజేపీవారు అసలు రాహుల్‌గాంధీ కులం ఏమిటీ అని వ్యంగ్య విమర్శలు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా ఆర్థిక అసమానతలకు ప్రధాన కారణం కులమే. రాష్ట్రంలో జరుగుతున్న కులగణన ప్రక్రియ ద్వారా ప్రజల అభివృద్ధి, సామాజిక సమానత్వం, ఆర్థిక స్వావలంబన అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడం సాధ్యమవుతుంది. ఈ ప్రక్రియకు అన్ని ప్రతిపక్ష పార్టీలు స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వాలి.

# హస్తినలో తెలుగు నేతల హల్‌చల్



తెలుగుదేశం కేంద్రంలో కీలక పాత్ర పోషించడం ఇది మొదటిసారి కాదు. 1989లో ఎన్టీఆర్ హయాంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించాం. 1996-1998 మధ్యలో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలోనూ, ఆ తర్వాత ఆరున్నర సంవత్సరాలు వాజపేయి ప్రభుత్వంలోనూ తెలుగుదేశం ప్రధాన భూమిక నిర్వహించింది. పార్లమెంట్‌లో ఒకప్పుడు ప్రతిపక్ష పాత్ర పోషించిన ఏకైక ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం. ఆ సమయంలో బీజేపీకి రెండు సీట్లు లభిస్తే తెలుగుదేశంకు 35 సీట్లు లభించాయి' అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గత వారం హిందూస్థాన్ టైమ్స్ లీడర్ షిప్ సమ్మిట్‌లో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. నిజంగా అవి దేశ రాజధానిలో తెలుగువారికి సంబంధించి బంగారు రోజులు. తొలుత ఎన్టీఆర్‌ను, తర్వాత చంద్రబాబునాయుడును కలుసుకునేందుకు జాతీయ స్థాయి నేతలు ఆసక్తి ప్రదర్శించిన రోజులవి. యునైటెడ్ ఫ్రంట్ రోజుల్లో చంద్రబాబునాయుడు బస చేసే ఏపీభవన్ ఫ్రంట్ ప్రధాన కార్యాలయంలా ఉండేది. వాజపేయి కూడా అనేక కీలక అంశాలపై ఆయనతో చర్చించేవారు. తరుచూ రాష్ట్ర సమస్యలను పరిష్కరించేందుకేకాక, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకోసం చంద్రబాబు తరుచూ వచ్చి సుడిగాలిలా కేంద్ర మంత్రులను కలిసేవారు. ఆయన పవర్ పాయింట్ ప్రజంటేషన్లు పారిశ్రామికవేత్తలను ఆకర్షించేవి. ఎన్నోసార్లు ఆయన జాతీయ స్థాయిలో జరిగిన మీడియా సదస్సుల్లో పాల్గొనేవారు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత మరోసారి తెలుగుదేశం పార్టీకి జాతీయ స్థాయిలో ప్రాధాన్యత ఏర్పడింది. హిందుస్థాన్ టైమ్స్ మాత్రమే కాదు, మరో జాతీయ పత్రిక 'ఇండియా టుడే' కూడా దేశంలో అత్యంత శక్తిమంతులైన పది మంది నాయకుల్లో ఒకరుగా చంద్రబాబును గుర్తించింది. తెలుగుదేశంకు చెందిన 16 మంది ఎంపీలు లేకపోతే మోదీ ప్రభుత్వం మెజారిటీకి చేరువలోకి వచ్చేది కాదని ఇండియా టుడే పేర్కొంది. దేశంలో అత్యంత సీనియర్ ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు బూడిదలోంచి పునరుత్థానమయ్యే ఫీనిక్స్ పక్షిలా మళ్లీ జాతీయ స్థాయిలో ప్రత్యక్షమయ్యారని ఆ పత్రిక ప్రశంసించింది. ఆయన హయాంలో స్థాపించిన ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, ఆయన కలలు కంటున్న స్వర్ణాంధ్రప్రదేశ్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించింది. చంద్రబాబునాయుడు మాదిరి ఢిల్లీలో చర్చకు వచ్చిన తెలుగు రాష్ట్రాల అధినేతలు తక్కువే. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 33 మంది ఎంపీలు రాష్ట్రం నుంచి గెలిచినప్పటికీ ఆయన రాష్ట్ర రాజకీయాలకే పరిమితమయ్యేవారు. జాతీయ సదస్సుల్లో ఆయన ఏనాడూ పాల్గొనలేదు. యూపీఏ హయాంలో భాగస్వామిగా ఉన్న కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పటికీ ఏనాడూ జాతీయ స్థాయిలో తన ముద్ర వేసేందుకు ప్రయత్నించలేదు. కేంద్రమంత్రిగా ఆయన తన మంత్రిత్వశాఖకు కూడా పెద్దగా హాజరు కాలేదు. ఆ విషయం పార్లమెంట్‌లో కూడా చర్చనీయాంశమైంది. ముఖ్యమంత్రిగా ఉన్నకాలంలో ఆయన ఢిల్లీ వచ్చి జాతీయ మీడియాతో మాట్లాడిన సందర్భాలు అతి తక్కువ. ఫెడరల్ ఫ్రంట్ గురించి మాట్లాడినప్పుడు, పార్టీని బీఆర్ఎస్‌గా మార్చినప్పుడు కూడా జాతీయ మీడియా అంతగా చర్చించలేదు. ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో కేసీఆర్ రోజుల తరబడి తుగ్లక్ రోడ్ నివాసంలో ఉన్నప్పటికీ ఆయనను ఎవరూ పట్టించుకోలేదు. నిజానికి తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో అనర్గళంగా మాట్లాడగలిగిన శక్తి ఉన్నప్పటికీ ఢిల్లీలో మీడియాతో ఎందుకు మాట్లాడడం లేదని నేను ఒకసారి అడిగితే ఆయన ఆ అవసరం లేదని కొట్టిపారేశారు. 22 మంది ఎంపీలు ఉన్నప్పటికీ వైసీపీ అధినేత జగన్ కూడా కేసీఆర్ మాదిరి కూపస్తమండూకంలా వ్యవహరించారు. ఏపీలో అభివృద్ధి గురించి మాట్లాడేందుకు కానీ, పెట్టుబడులను ఆహ్వానించేందుకు కానీ ఆయన ఏనాడూ ప్రయత్నించలేదు. వ్యక్తిగత ప్రయోజనాలకోసం, కేసుల కోసం మాత్రమే ఆయన నరేంద్రమోదీ, అమిత్ షాలను కలుసుకునేందుకు వచ్చేవారు. వైసీపీ పార్లమెంటరీ పార్టీ నేతగా ఉన్న విజయసాయిరెడ్డి మోదీ దృష్టిలో పడేందుకు మాత్రమే తాపత్రయపడేవారు. మిగతా ఎంపీలు కూడా అస్తిత్వం లేనట్లే ఉండేవారు. పోనీ గత అయిదేళ్లలో ఏ -%1, ఏ-2లపై ఉన్న కేసుల్లో ఒక్క సెక్షన్ అయినా తగ్గించుకోగలిగారా అంటే అదీ లేదు. ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే తెలుగు రాష్ట్రాల్లో మరో ముఖ్యమైన నేతగా గుర్తింపు పొందిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్ల కూడా ఢిల్లీలో రాజకీయ వర్గాలు, మీడియా ఆసక్తి ప్రదర్శించడం. కేసీఆర్‌ను ఓడించడంలో రెండుసార్లు రాష్ట్ర కాంగ్రెస్ నేతలు విఫలమైన తర్వాత రేవంత్‌రెడ్డి వెలుగులోకి రాగలిగారు. అనతి కాలంలోనే వివిధ రాష్ట్రాలకు చెందిన వృద్ధనేతలు తమ స్వంత రాష్ట్రాల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తేలేక చతికిలపడ్డ సమయంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చి ఆ పార్టీకి భవిష్యత్తుపై ఆశ కల్పించారు. బీజేపీ 240 సీట్లు దాటదని సార్వత్రిక ఎన్నికల ముందు ఇండియా టీవీ రజత్ శర్మ షోలో ప్రకటించిన తర్వాత జాతీయ మీడియా దృష్టిలో పడ్డారు. రేవంత్ హిందీ, ఇంగ్లీషుల్లో అనర్గళంగా మాట్లాడుతూ ఎదురు దాడులు చేయగలగడంతో కాంగ్రెస్ పార్టీ ఆయనను మహారాష్ట్రలో స్టార్ కాంపైనర్‌గా కూడా మోహరించింది. తెలంగాణలో కాంగ్రెస్ హయాంలో పథకాలను అమలు చేయడం లేదన్న మోదీ ఆరోపణలను ఆయన తిప్పికొట్టడమే కాక, మహారాష్ట్రకు రావల్సిన ప్రాజెక్టులను గుజరాత్ తరలించుకుపోవడాన్ని ఎత్తి చూపి బీజేపీ ఆగ్రహానికి గురయ్యారు.

# విద్యార్థులు పఠనాశక్తి పెంపొందించుకోవాలి






**గద్వాలజిల్లా బ్యూరో, నవంబర్ 20(జర్నలిస్ట్ డైరీ)**

విద్యార్థులు పఠనాశక్తి పెంచుకోవడం వల్ల మంచి ఆలోచన కలుగుతుందని దానివల్ల మెరుగైన సమాజాన్ని ఏర్పాటు చేయవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రంథాలయ సంస్థ దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీపీఓ శ్యాంసుందర్ తో కలిసి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రంథాలయ బలోపేతానికి గ్రామపంచాయతీల నుండి వచ్చే సెస్ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే నూతన భవన నిర్మాణ పనులు పూర్తిచేసేలా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇతర ప్రాంతాలలో మున్సిపాలిటీలలో గ్రంథాలయాలు అన్ని సౌకర్యాలతో కూడుకున్నవని ఇక్కడ గ్రంథాలయ ఏర్పాటు చేస్తే అన్ని ఏర్పాట్లు ఉండేలా కృషి చేస్తామన్నారు. ప్రత్యేకంగా పాఠకులకు గదులు, రికార్డు గది, ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసేలా చూస్తామన్నారు. గతంలో గ్రంథాలయాలలో దినపత్రికలు, నవలలు మాత్రమే ఉండేవని ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి తెలుసుకునే వారమని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించేందుకు వారికి కావాల్సిన





పుస్తకాలు అందుబాటులో ఉంచడం వల్ల వారు పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధిస్తారని అందుకు తగినట్లుగా విద్యపై ఆసక్తి గల దాతలను అన్వేషించి పుస్తకాలు సమకూర్చుకోవాలని అన్నారు. విద్యార్థులు చదవడం పట్ల ఆసక్తి అలవరిస్తే వారికి మంచి ఆలోచనలు కలుగుతాయని దాంతో సరైన నిర్ణయం తీసుకునేందుకు వీలుంటుందని అన్నారు. ప్రస్తుతం సాంకేతిక యుగంలో ఉదయం పత్రికలు చూసే ఓపిక తక్కువ అయిందని ఉదయం లేచిన దగ్గర నుండి రాత్రి వరకు మొబైల్ ఫోన్ల వాడకం పెరిగిపోయిందన్నారు. మొబైల్ ఫోన్లను వాడవచ్చు కానీ అందులో విద్యకు సంబంధించిన సమాచారం సేకరించి చదువుకు వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. చదువుతోపాటు సంస్కారం ఉండాలని సంస్కారం లేని చదువు వ్యర్థమని అన్నారు. ఎందుకు భాస్కర శతకంలోని ఒక పద్యాన్ని వినిపించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఇటీవల నిర్వహించిన వ్యాసరచన తదితర పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, కార్యదర్శి శ్యాంసుందర్, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని రోజులు నిర్బంధిస్తారు..?

**-ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్**
**-షాద్ నగర్ రసోయ్ హోటల్లో రాంబల్ నాయక్ తదితరుల అరెస్ట్**
**-'చలో లగచర్ల" సందర్భంగా అదుపులోకి తీసుకున్న పోలీసులు**
**-షాద్ నగర్ పోలీసుల అదుపులో పలువురు గిరిజన నాయకులు**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 20 (జర్నలిస్ట్ డైరీ)**
పోలీసులను అడ్డం పెట్టుకొని ఎన్ని రోజులు అక్రమ నిర్బంధాలను చేస్తారని లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు ఎం. రాంబల్ నాయక్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం ఉదయం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని రసోయ్ హోటల్ వద్ద ఉన్న రాంబల్ నాయక్, వి. చందర్ నాయక్ తదితరులను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం చలో లగచర్ల కార్యక్రమం సందర్భంగా ప్రజా సంఘాలకు రాంబల్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ తరపున పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా స్థానిక పోలీసులు రాంబల్ నాయక్ ను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా రాంబల్ నాయక్ స్థానిక మీడియాతో మాట్లాడారు. న్యాయం కోసం గొంతెత్తుతున్న ప్రజాసంఘాలను నిర్బంధించడం ప్రజాపాలన ఎలా అవుతుందని ? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మీడియా ముఖంగా ప్రశ్నించారు. లగచర్ల రోటిబండ తాండ భూములను లాక్కోవద్దని న్యాయపోరాటం చేస్తున్న తమను పోలీసులతో అక్రమ అరెస్టులు నిర్బంధాలు చేయడం తగదని హెచ్చరించారు. ఇప్పటికే ఢిల్లీ నుండి ఢిల్లీలో జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ అదేవిధంగా తదితర కేంద్ర వర్గాలను కలుసుకున్నామని న్యాయం కోసం పోరాడుతుంటే ప్రభుత్వం ప్రజా పాలన పేరిట ప్రజాసంఘాల నాయకులను నిర్బంధించడం అవివేకమని అన్నారు. లగచర్ల భూములను లాక్కోకుండా ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వ్యాప్త పోరాటానికి శ్రీకారం చుట్టబోతుందని, ప్రభుత్వాన్ని ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో లక్ష్మణ్ నాయక్, చందు నాయక్, లిబియా నాయక్, ఏకనాథ్ నాయక్, రాజు నాయక్, అయోధ్య శ్రీనివాస్, జగన్ నాయక, మోహన్, బాబు, రాజేందర్, అంబదాస్, భోజ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నాస్ మాక్ టెస్ట్ ఫలితాలు పరిశీలించిన అధికారులు

**జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ అజాద్ చంద్రశేఖర్**



**కేసముద్రం , నవంబర్ 20,(జర్నలిస్ట్ డైరీ)**
బుధవారం మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ ఆజాద్ చంద్రశేఖర్ మరియు కేసముద్రం మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి, కేసముద్రం మండలంలోని పలు విద్యా సంస్థలను సందర్శించడం జరిగింది. కేసముద్రం విలేజ్ లోని శ్రీ వివేకవర్ధిని పాఠశాల, కల్వల లోని మోడల్ స్కూల్ మరియు ధన్నసరి లోని సెయింట్ జాన్స్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది. గత కొన్ని రోజుల క్రితం జరిగిన నేషనల్ అచీవ్మెంట్ సర్వే యొక్క మాక్ టెస్ట్ 1 మరియు 2 యొక్క ఫలితాలను పరిశీలించి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 20 (జర్నలిస్ట్ డైరీ) :**
అయ్యప్ప భక్తులకు అన్నదానం మహా పుణ్యమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని చౌడమ్మ గుట్ట ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో అయ్యప్ప స్వామలకు భిక్ష మొదటి రోజు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో ఏర్పాటు చేశారు. అందులో భాగంగా మొదటి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. అయ్యప్ప భక్త సమాజం మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్, గూనెల్లి రమేష్, విల్సన్ టైలర్, బాల్ రెడ్డి, అశోక్ గౌడ్, రవీందర్ గౌడ్, శికీరా రమేష్, పోలే రాజేశ్వర్, నేతలు అగ్గనూర్ బస్వం, కట్ట వెంకటేష్ గౌడ్, శ్రీశైలం గౌడ్, కొమ్ము కృష్ణ, కృష్ణ రెడ్డి, మురళీ తదితరులు పాల్గొన్నారు.ం

## రోడ్డు ఆక్రమణలతో ట్రాఫిక్ కు తీవ్ర ఆటంకం

**ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానికులు**

**కొందుర్గు,నవంబర్20(జర్నలిస్ట్ డైరీ)**
కొందుర్గు మండల పరిధిలోని నవపేట్ రోడ్ లో రోడ్డుకు ఇరువైపులా అక్రమణలతో ట్రాఫిక్‌కు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక జెడ్పీహెచ్ ఎస్ ఉన్నత పాఠశాల, హాస్టల్ ఉన్నందు వలన విద్యార్థులకు సైతం రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని తెలుపుతున్నారు. కావున అధికారులు తక్షణమే స్పందించి ఆక్రమణలు తొలగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## శివ మారుతి అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసిన 7 కే గ్రూప్ సభ్యులు



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 20 (జర్నలిస్ట్ డైరీ) :**
శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో 7 కే గ్రూపు సభ్యులు జీ.మహేష్, శ్రీకాంత్ గౌడ్, రంజిత్, విక్రమ్ గౌడ్, ప్రవీణ్ గౌడ్ లు అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అయ్యప్ప స్వామికి పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి శ్రీ శివ మారుతి గీత అయ్యప్ప మందిరం కమిటీ గౌరవ అధ్యక్షులు మోముల బసప్ప, అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రేటికల్ నందీశ్వర్, కోశాధికారి దాస కృష్ణయ్య, మంజూశ్రీ రఘు, నాగిళ్ళ కుమార్, ఆకుల వీరేష్ స్వామి, కోటి లింగం స్వామి, అల్లపురం వీరేష్ స్వామి, జైహింద్ రెడ్డి స్వామి, వెంకటేష్ యాదవ్ స్వామి, గోలేపు రాఘవేందర్ స్వామి, నక్కల ఆనంద్ స్వామి, మల్లారెడ్డి స్వామి, అత్యం మల్లేష్ స్వామి, చెలకల హరీ స్వామి, రమేశ్ స్వామి, రేటికల్ కార్తికేయ, రాకేష్ యాదవ్, గడ్డమీది జంగయ్య తదితర అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన తన్నీరు నాగేశ్వరరావు



**(జర్నలిస్ట్ డైరీ)/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
ఎన్టీఆర్ జిల్లా/విజయవాడ విజయవాడలోని ఇంద్రప్రస్థానం హోటల్ నందు పెనుగంచిప్రోలు మండలం సుబ్బాయి గూడెం గ్రామ సర్పంచ్ పాపినేని వెంకటేశ్వరరావు గారి మనవరాలి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరరావు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్కపూడి గాంధీ, వైఎస్ఆర్సిపి మాజీ మండల పార్టీ అధ్యక్షులు వూట్ల నాగేశ్వరరావు, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబూరి రవి, అద్వకేటర్ ఎన్.ఎస్ రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## నకిలీ మద్యం పట్టివేత



**గద్వాల జిల్లా బ్యూరో, నవంబర్ 20(జర్నలిస్ట్ డైరీ):** అక్రమంగా తరలిస్తున్న నకిలీ మద్యాన్ని గద్వాల అబ్కారీ పోలీసులు పట్టుకున్నారు. గద్వాల అబ్కారీ సీఐ గణపతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రాయచూరు నుంచి కర్నూల్ కు ఓ స్కార్పియో వాహనంలో నకిలీ మద్యం తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో జిల్లా మధ్య నిషేధ, ఎక్సైజ్ అధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు నకిలి మద్యాన్ని మంగళవారం రాత్రి అయిజ శివారులో గద్వాల ఎక్సైజ్ అధికారులు వాహనాన్ని తనిఖీలు చేసి అందులో ఉన్న 6 లీటర్ల నకిలీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్కార్పియో వాహనం సీజ్ చేసి మొత్తం నలుగురి నిందితుల మీద కేసు నమోదు చేయగా వీరంతా గట్టు మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన వారుగా దర్యాప్తులో తేలిందన్నారు. అందులో ఈడిగా చిన్న ఊరుకుందు గౌడ్ అదుపులోకి తీసుకోగా బోయ రవి నాయుడు, ఈడిగా పెద్ద ఉరుకుందు, బోయ బీమేష్ లు పరారైనట్లు ఎక్సైజ్ సీఐ గణపతి రెడ్డి పేర్కొన్నారు. ఈ తనిఖీలో అబ్కారీ ఎస్ఐలు వెంకటేష్, వీరేశలింగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గాంధీ



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 20 (జర్నలిస్ట్ డైరీ) :** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసివనంలో అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, అయ్యప్ప స్వాములు, భక్తులతో కలిసి పీఏసీ చైర్మెన్ అరికెపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, కాశినాథ్ యాదవ్, పోశెట్టి గౌడ్, ఆదర్శ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అనంతుల సురేందర్‌రెడ్డి కుమార్తె వివాహనికి హాజరైన శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



**ఎల్బీనగర్, నవంబర్ 20 (జర్నలిస్ట్ డైరీ)** కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ సీనియర్ నాయకులు అనంతుల సురేందర్ రెడ్డి రెండో కూతురు జాన్వి వివాహం యశ్వంత్ రెడ్డితో కేబీఆర్ కన్వెన్షన్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహానికి తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, టీపీసీసీ క్యాంపేనింగ్ కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు, మధుయాష్కి గౌడ్, మదర్ డైరీ మాజీ చైర్మన్ జితేందర్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డిలు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు..



**(జర్నలిస్ట్ డైరీ)వరంగల్ ప్రతినిధి, నవంబర్ 20** హాసన్ పర్తి మండలం ఏర్రగట్టు గుట్ట బాలాజీ గార్డెన్స్ లో ఎల్ఐసి జనరల్ సెక్రెటరీ (ఎమ్మెల్యే మేనల్లుడు) మర్రి ప్రభాకర్ కుమార్తె వివాహం జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి ర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఎమ్మెల్యే తో పాటు టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు కేఆర్ దిలీప్ రాజ్,వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ అయ్యప్పస్వామి దేవాలయం నిర్మాణానికి శివశక్తి అధినేత రూ.10 లక్షల విరాళం

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 20 (జర్నలిస్ట్ డైరీ)** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని నందిగామ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణం కోసం శివశక్తి కంపెనీ అధినేత కృష్ణ కుమార్ బ్రదర్స్ రూ.10 లక్షల నగదును అయ్యప్ప సమాజ భక్తులకు అందజేశారు. బుధవారం స్థానిక ఆలయంలో కృష్ణ కుమార్ బ్రదర్స్ రూ.పది లక్షల నగదును ఆలయ నిర్మాణం కోసం అందజేయడం విశేషం. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో ఆలయ నిర్మాణం కోసం కంపెనీ యాజమాన్యం రూ.10 లక్షల ఇవ్వడం జరిగిందని అయ్యప్ప భక్తులు తెలిపారు. అదేవిధంగా మేక గూడ గ్రామానికి చెందిన సూక్యానాయక్ రూ.50 వేలను నిర్మాణం కోసం విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ జిల్లెళ్ల బాల్ రెడ్డి, బాతుక లక్ష్మయ్య యాదవ్ స్వామి, బంటారం దర్శన్ గౌడ్ స్వామి, వావిలాల హరి జీవన్ స్వామి, వంకాయల రాంరెడ్డి, పాలకొండ చంద్రశేఖర్ గౌడ్,



సట్టి నవాజ్ రెడ్డి స్వామి, చిందం నర్సింహ, దేపల్లి కుమార్ గౌడ్, కొమ్ము కృష్ణ, జంగ నర్సింలు, తుమ్మల నరసింహులు యాదవ్, నర్సింహులు గౌడ్, బాంబ్రపు జంగయ్య స్వామి, గౌడ్,చించేటి కృష్ణ గౌడ్, బి.కృష్ణ యాదవ్, వడ్ల రమేష్ చారి స్వామి, నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఏర్పడి 11 నెలలైనా రైతు రుణమాఫీకి దిక్కులేదు

- కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లకు సున్న.. దొడ్డు వడ్లకు గుండుసున్న పెట్టింది..
- కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ధగా, మోసం చేస్తోంది
- మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

**రంగారెడ్డి జిల్లా బ్యూరో,నవంబర్ 20 (జర్నలిస్ట్ డైరీ)** కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అటకెక్కి, రైతులకు రూ.500 ఇస్తానన్న బోనస్, బోగస్ మాటలుగా మిగిలిపోయి, రుణమాఫీని రణమాఫీ గా మార్చి, 200 యూనిట్ల ఉచిత కరెంటు అని ఉత్తుత్తి మాటలు చెప్పి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను దగా, మోసం చేస్తున్నాడని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు దేవరగద్ర నియోజకవర్గంలోని మదనాపురం మండల కేంద్రంలో కురుమూర్తి స్వామి జాతరకు వెళ్తూ మార్గ మధ్యలో వడ్లని ఎండబెట్టిన రైతన్నలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని, పత్తి, వడ్లు పండించిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభించడం, రైస్ మిల్లులతో టైఅప్ చేయడం ఆలస్యం కావడం, డబ్బులు ఆలస్యంగా ఇవ్వడం కారణంగా సగానికి సగం ధాన్యాన్ని రైతులు దళారులకు అమ్మి నష్టపోతున్నారని అన్నారు. రూ.2300 మద్దతు ధర ఉంటే..రైతులు రూ.1900కే ధాన్యాన్ని అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని, రూ.500 బోనస్ బోగస్ అయిపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక





వానకాలం రైతు బంధు వేయలేదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వడ్లు కొనుగోలు చేయకపోతే అధికారులను ఎవ్వరిని అడగట్లేదని, మద్యం అమ్మకాలు చేయకపోతే చర్యలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వడ్లు కొనుగోలు చేయకపోతే ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కార్ ఎవరికోసం పనిచేస్తుంది ప్రజల కోసమా, భయమేనా లేక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తన చుట్టాల కోసమా అంటూ విమర్శించారు. యాసంగికి ముందే రైతులకు రైతుబంధు, రూ.2లక్షల రుణమాఫీ చేయాలి కానీ రైతుబంధు బంద్ అయింది, రుణమాఫీ సగంలోనే ఆగిపోయింది అంటూ ఎద్దేవా చేశారు. ఎన్నికల మానిఫెస్టోలో చెప్పిన ప్రకారం.. రైతులకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 11 నెలలైనా రైతులకు రుణమాఫీ చేయట్లేదన్నారు. కానీ, మహారాష్ట్రకు వెళ్లి తెలంగాణలో రైతులకు రూ.500 బోనస్ ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని, కానీ గొప్పలు కుప్పలుగా మిగులుతున్నాయి తప్పితే ఎక్కడ పనులు జరగలేదని ముఖ్యమంత్రి అబద్ధాలతో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ షరతులు లేకుండా పూర్తి రుణమాఫీ చేయాలని, రైతుబంధు డబ్బులు వేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక భూములకు విలువ దగ్గిపోయిందన్నారు. రియల్ ఎస్టేట్ మొత్తం పడిపోయిందని, భూములు కొనే దిక్కు లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి వడ్లు కొనుగులో చేయాలని, మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేశరు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సి నవీన్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి, దేవరగద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్ రాజు, బీఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్లు, మాజీ జడ్పిటిసిలు, మాజీ ఎంపీపిలు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు.

# సహాయక చర్యలు చేపట్టిన గాంధీ

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 20 (జర్నలిస్ట్ డైరీ)** కొండాపూర్ డివిజన్ పరిధిలోని సిద్దిక్ నగర్ లో 5 అంతస్థుల భవనం అకస్మాత్తుగా ఒక పక్కకు ఒరిగిన విషయం తెలియగానే సంఘటన స్థలానికి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, కార్పొరేటర్ హమీద్ పటేల్, మున్సిపల్, డీఆర్ ఎఫ్ సిబ్బంది, పోలీసు అధికారులతో కలిసి పీఏసీ చైర్మెన్ అరికెపూడి గాంధీ పరిశీలించారు. అర్ధరాత్రి వరకు ఉండి సహాయక చర్యల్లో పాల్గొని బాధిత కుటుంబాలకు భరోసాను కల్పించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. సిద్దిక్ నగర్ లో సెల్లార్ గుంతలోకి భవనం వంగడం జరిగిందనే విషయం తెలియగానే సంఘటన స్థలానికి చేరుకోవడం జరిగిందని, మున్సిపల్, పోలీస్, డీఆర్ ఎఫ్, విద్యుత్, అగ్నిమాపక అన్ని శాఖల అధికారులను అప్రమత్రం చేసి, సమన్వయం చేసుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని, సెట్ బ్యాక్ లేకుండా పక్కన సెల్లార్ తవ్వడం వలనే పక్క భవనం ఒక వైపు వంగిపోయిందని అన్నారు. దీని కారణంగా కాలనీ వాసులు భయభ్రాంతులకు గురయ్యారని వివరించారు. భవనం చుట్టుపక్కల ప్రజలను సురక్షిత ప్రాంతలకు



తరలించడం జరిగిందని, అక్రమంగా తీస్తున్న సెల్లార్ లపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అనుమతి లేకుండా తీస్తున్న సెల్లర్లను వెంటనే ఆపివేయాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలను తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలను తీసుకోవాలని అధికారులను గాంధీ ఆదేశించారు. కాలనీ వాసులు ఎటువంటి భయభ్రాంతులకు గురి కావొద్దని, అన్ని రకాల స్వీయ రక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ భరోసా కల్పించారు. అక్రమ నిర్మాణాలు, అక్రమ సెల్లారు లు తవ్వే వారి విషయంలో ఎటువంటి ఉదాసీనత పాటించకూడదని, కఠిన చర్యలు తీసుకోవాలని, ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇంజనీరింగ్ నిపుణుల సలహా తీసుకున్న తర్వాత బిల్డింగ్ కూల్చి వేయాల లేదా అనేది నిర్ణయం తీసుకుంటామని, ప్రస్తుతానికి ఎటువంటి ప్రమాదం లేకుండా ముందస్తు చర్యలో భాగంగా చుట్టుపక్కల ఉన్న వాళ్ళందరిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందని ఆయన వెల్లడించారు.

# దేవాలయాల నిర్మాణాలతో ఆధ్యాత్మిక సౌరభం

-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
-ప్రత్యేక పూజలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి
-జానంపేట శ్రీ వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 20 (జర్నలిస్ట్ డైరీ)** దేవాలయాల నిర్మాణాలతో ఆధ్యాత్మిక సౌరభం చోటు చేసుకుంటుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే సి. ప్రతాప్ రెడ్డిలు అన్నారు. బుధవారం షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఫరూఖ్ నగర్ 10 వ వార్డులో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి, వినాయక స్వామి నవగ్రహ సహిత జీవ ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డితో కలసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ నిర్వాహకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ శ్రావణి, జ్ఞమూద్ ఖాన్, అగ్గనూర్ విశ్వం,శివ శంకర్ గౌడ్, బాబర్ అలీ ఖాన్, అగ్గనూర్ బస్వం, ఇబ్రహీం, మురళీమోహన్, కట్ట వెంకటేష్ గౌడ్, కృష్ణ రెడ్డి, తూపాకుల శేఖర్, సుదర్శన్, ముబారక్ అలీ ఖాన్, సందీప్ గౌడ్, గంధం ఆనంద్, వీరేశం, మహేష్, సాయి, యదయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర పర్యటనకు ఆదర్శ పాఠశాల జాఫర్గడ్ విద్యార్థులు





**జఫర్గడ్ నవంబర్ 20(జర్నలిస్ట్ డైరీ)** మండలంలోని ఆదర్శ పాఠశాలలోని ఒకేషనల్ విభాగంలోని బ్యూటీ అండ్ వెల్నెస్ కోర్స్ చదువుతున్న విద్యార్థులు బ్యూటీ అండ్ వెల్నెస్ టీచర్ మమత ఆధ్వర్యంలో స్టేషన్ఘన్పూర్ లోని బ్యూటీ పార్లర్ కి క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లడం జరిగింది. ఈ క్షేత్రస్థాయి పర్యటన వల్ల విద్యార్థులు కొత్త విషయాలు తెలుసుకోవడంజరుగుతుంది.దానితోపాటు భవిష్యత్తులో విద్యార్థులు స్వయం ఉపాధి పొందడానికి వీలు పడుతుందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె శ్రీకాంత్ చెప్పారు.

# అనారోగ్యంతో మహిళ మృతి




**ఎల్బీనగర్, నవంబర్ 20 (జర్నలిస్ట్ డైరీ)** అనారోగ్యంతో బాధపడుతున్న ఓ మహిళ ఆలేటి ఆశ్రమంలో మృతి చెందిన సంఘటన నాగోల్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఎస్సై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం నాగోల్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఆర్ కే నగర్ లో విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఓ గుర్తు తెలియని మహిళ మానసిక వ్యాధితో బాధపడుతున్నట్లుగా గుర్తించి ఆమెను అబ్దుల్లా పూర్మెట్ ప్రాంతంలోని ఆలేటి ఆశ్రమంలో చేర్చారు. కాగా సదరు మహిళ అనారోగ్యంతో మధ్యాహ్నం మృతి చెందినట్లు ఆశ్రమం నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



**ఎల్బీనగర్, నవంబర్ 20 (జర్నలిస్ట్ డైరీ)** గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన సరూర్నగర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 17 వ తేదీన సరూర్ నగర్ కర్మన్ ఘట్ దుర్గానగర్ రోడ్ నెంబర్ 3 లో ఓ వ్యక్తి స్పృహ తప్పి పడి ఉన్నాడని దుండిగళ్ల నవీన్ కుమార్ అంబులెన్స్ కు సమాచారం ఇచ్చాడు. కాగా అంతకు ముందు రోజు గుర్తు తెలియని వ్యక్తి తనకు పని లేదని, పని కావాలని నవీన్ కుమార్ ను అడుగడంతో వాచ్ మెన్గా ఉండాలని చెప్పి రూ.300 భోజనం ఖర్చుకు ఇచ్చిన వెళ్లినట్లు నవీన్ కుమార్ తెలిపాడు. సమాచారం అందుకున్న అంబులెన్స్ సిబ్బంది వ్యక్తిని పరిశీలించి మృతి చెందాడని నిర్ధారించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కామన్ సర్వీస్ సెంటర్ లను తనిఖీ



**గద్వాల జిల్లా బ్యూరో, నవంబర్ 20(జర్నలిస్ట్ డైరీ)** కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని గద్వాల జిల్లా సీఎస్సీ కో-ఆర్డినేటర్ శ్రీకాంత్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని నందిన్నె, గువ్వలదిన్నె, చింతలకుంట తదితర గ్రామాల్లోని నిర్వహిస్తున్న సీఎస్సీ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ సేవలను ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైనా సేవలు అందించాలని, ప్రజలకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని, ప్రజలకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్సి డిస్ట్రిక్ట్ మేనేజర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలను జయప్రదం చేయాలి

**గద్వాల జిల్లా బ్యూరో, నవంబర్ 20 (జర్నలిస్ట్ డైరీ):** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన యేడాది పూర్తయిన సందర్భంగా ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకుని జిల్లాలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కళా యాత్రను విజయవంతం చేయాలని కలెక్టర్ బియం సంతోష్ సూచించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం డిసెంబర్ 7 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు, మండల కేంద్రాలు, మేజర్ గ్రామ పంచాయతీలలో సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వనుంది. జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాయాత్ర ప్రదర్శనల కోసం వాహనాన్ని ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్లతో సిద్ధం చేయగా, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ బి.ఎం సంతోష్ మంగళవారం జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా బుధవారం ధరూర్ మండలంలోని బూరెడ్డి పల్లి, మార్లబీడు, ధరూర్ మండల కేంద్రంలో తహశీల్దార్ మంగమ్మ ఆధ్వర్యంలో కళాకారులు సంస్కృతిక ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. ప్రజా విజయోత్సవాలు ఈ నెల 19 నుండి డిసెంబర్ 7 వరకు జిల్లాలోని మున్సిపాలిటీలు, అన్ని




మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లపై ప్రచారం చేయనున్నారు. ప్రతి రోజు మున్సిపాలిటీల్లోని ఆయా వార్డులు, మండలాల పరిధిలోని మూడు గ్రామాల్లో తెలంగాణ సంస్కృతిక సారథి కళాబృందం ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇదే విధంగా గురువారం స్థానిక ప్యారడైజ్ ఫంక్షన్ హాలులో సాయంత్రం 5 గంటలకు ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలను రాష్ట్రస్థాయి కళాకారులతో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొనున్నట్లు అధికారులు తెలిపారు.

# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశాలతో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టిన మాజీ ఎంపీపీ వన్నాడ

రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి వాహనదారుల ఇబ్బందులకు చెక్

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 20 (జర్నలిస్ట్ డైరీ)** షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశాలతో ఫారూక్ నగర్ మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్ మట్టి పోసి రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి చదును చేయించారు. బుధవారం సాయంత్రం మున్సిపల్ పరిధిలోని చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి సమీపంలో రోడ్డు గుంతల మయంగా ఉండటంతో మట్టి పోసి చదును చేయించారు. రైల్వే బ్రిడ్జి నిర్మాణం పనుల్లో ఆలస్యం చోటు చేసుకుంటుందని, అక్కడ ఉన్న రహదారి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని ఈ విషయాన్ని స్థానిక మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్, కొంతమంది జర్నలిస్టులు





శ్రీనివాస్, రమేష్, శివకుమార్ లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే ఎమ్మెల్యే ఆర్ అండ్ బి డిఈ కి ఫోన్ చేసే క్రమంలో ఎంపీపీ వన్నాడ ప్రకాష్గౌడ్ చొరవ చూపి తానే స్వయంగా మట్టిని తీసుకువచ్చి రోడ్డుపై పోసి చదును చేయిస్తానని ఎమ్మెల్యేకు వివరించారు. దాంతో ఎమ్మెల్యే తక్షణమే ఆ పని చేయించి వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణం పనులు వచ్చే ఏడాది సంక్రాంత్రి పండుగ తరువాత పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. అందులో భాగంగానే మాజీ ఎంపీపీ ప్రకాష్ గౌడ్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దాంతో వాహనదారులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# జానంపేట వీరాంజనేయ స్వామి సేవలో మాజీ ఎమ్మెల్యే అంజన్న

-ఆధ్యాత్మిక వైభవంగా వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 20 (జర్నలిస్ట్ డైరీ)** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో జానంపేట శ్రీ వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కన్నుల పండుగగా జరుగుతుంది. బుధవారం జరిగిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ హాజరయ్యారు. ఆయనతో పాటు పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, చీపిరి రవి యాదవ్, గంధం ఆనంద్,



స్థానిక నేత పిల్లి శేఖర్, చెరుకు శివ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భక్తులు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సన్మానించి ఆలయంలోకి ఆహ్వానించారు. నూతన ఆలయాన్ని మాజీ ఎమ్మెల్యే అంజయ్య సందర్శించి స్వామిని దర్శించుకున్నారు. ఎంతో గొప్పగా ఆలయాన్ని నిర్మించి ప్రజల్లో ఆధ్యాత్మిక ప్రభంజనాన్ని సృష్టిస్తున్నారని ఇది జగతికి ఎంతో మేలని అంజయ్య అన్నారు. భక్తి ప్రవర్తలతోనే సమాజం ప్రశాంతంగా వర్ధిల్లుతుందని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు అందరికీ స్వామి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉంటాయని మాజీ ఎమ్మెల్యే అంజన్న తెలిపారు.

# గాంధీ భవన్‌లో ఘనంగా అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ 100 ఏళ్ల వేడుకలు పాల్గొన్న ప్రముఖులు











**ఎల్బీనగర్, నవంబర్ 20 (జర్నలిస్ట్ డైరీ) :**
రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ అధ్యక్షతన టీపీసీసీ సేవాదళ్ ఆధ్వర్యంలో గాంధీ భవన్‌లో అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ 100 సంవత్సరాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు లాల్జీ దేశాయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ దీపదాస్ మున్షి, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు కేకే, మాజీ ఎంపీ వి.హనుమంత రావు, రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, వైశ్య కార్పొరేషన్ చైర్మెన్ కాల్వ సుజాత తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలు కాంగ్రెస్ సేవాదళ్ యొక్క విశిష్టమైన చరిత్రను గుర్తు చేస్తూ, సేవాదళ్ నేతల త్యాగాలు, కృషిని గౌరవించేలా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మల్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ సేవాదళ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. 1923లో ఆంధ్ర ప్రదేశ్‌లో జరిగిన కాకినాడ కాంగ్రెస్ సమావేశంలో బ్రిటీష్ వారిపై పోరాడేందుకు సరోజినీ నాయుడు దేశంలోని మొట్టమొదటి యువజన సంస్థ, హిందుస్థానీ సేవాదళ్‌ను ప్రతిపాదించారన్నారు. స్వాతంత్ర్యోద్యమ సమయంలో అనేక మంది అగ్రనేతలను బ్రిటీష్ వారు జైలులో పెట్టినప్పుడు ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని అందించడానికి ఒక స్వచ్ఛంద దళాన్ని కలిగి ఉండాలనే ఆలోచన వచ్చిందన్నారు. అనంతరం డిసెంబరు 28, 1923న డాక్టర్ నారాయణ్ సుబ్బారావు హార్డికర్ నేతృత్వంలో కాంగ్రెస్ సేవాదళ్ గా పేరు మార్చబడిందన్నారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ దాని మొదటి ప్రెసిడెంట్‌గా ఎన్నుకోబడ్డారని, తరువాత స్వేచ్ఛా భారతదేశానికి మొదటి ప్రధానమంత్రి అయ్యారని గుర్తు చేశారు. సేవాదళ్ నాయకులు పార్టీ నాయకుల తరఫున కాకుండా కాంగ్రెస్ పార్టీ తరఫున స్వచ్ఛందంగా ప్రజల కోసం పని చేసే నిబద్ధత కలిగిన వ్యక్తులని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పదవులను అందజేసేటప్పుడు సేవాదళ్ నాయకుల త్యాగాలు, కృషిని గుర్తించి వారికి ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు.

## అమృతమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన

**–బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



**నర్సంపేట ఆర్సీ,నవంబర్ 20(జర్నలిస్ట్ డైరీ)**
నెక్కొండ మండలం సూరిపెల్లి గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగారపు సురేష్ తల్లి సింగారపు అమృతమ్మ (మాజీ ఉప సర్పంచ్) సంవత్సరికం కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్ రెడ్డి పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా నియోజకవర్గ నాయకులు,మండల నాయకులు, వివిధ మోర్చ ల నాయకులు,యువ మోర్చ నాయకులు, పార్టీ నాయకులు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ ఎంపీ మాలోత్ కవిత పరామర్శ



**కేసముద్రం,నవంబర్ 20, (జర్నలిస్ట్ డైరీ)**
మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి కి చెందిన ఒరుగంటి సూరయ్య ఇటీవల వారి చిత్రపటానికి మాజీ మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలత్ కవిత పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికితన సానుభూతి తెలియజేసి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహబూబ్ పాషా,ఇనుగుర్తి భారాస నాయకులు దికొండ వెంకన్న గౌడ్,బొబ్బిలి మహేందర్ రెడ్డి,గుండు నాగన్న,మలిశెట్టి రవి, గుండ్రపల్లి దేవేందర్,వేముల శ్రీనివాస్,మలిశెట్టి శోభన్,హరిచంద్ నాయక్,మంగ్య నాయక్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s. SRI DIVYA PRINTERS, Plot No.33 & 34, 2nd Floor, Vasthu Colony, LB. Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10, Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana -500035. RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465.